
# మనం

కృష్ణా / గుంటూరు

ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు

మంగళవారం | 16 |జూన్ | 2026 | పేజీలు: 13



## సమస్య మూలాల్లోకి వెళ్లి పరిష్కరిస్తేనే అర్జీదారులు సంతృప్తి చెందుతారు



7 లో



# ప్రజా సమస్యలపై సత్వర స్పందన..

13 లో

పి.మీరాహుస్సేన్ ఖాన్

ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టిపెట్టి పరిష్కారం

అధికారులు సమన్వయంతో పనిచేయండి

జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు201 అర్జీలు

కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ

-విజయవాడ, మనంబ్యూరో

## ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేక దృష్టి

6 లో

జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రభుత్వానికి, ఉద్యోగులకు మధ్య వారధిగా సమావేశం నిర్వహణ





## పుష్కలంగా యూరియా

10 లో

రైతులు ఆందోళన చెందవద్దు

జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

## ఇంద్రకీలాద్రిపై మూడంచెల భద్రతా తనిఖీలు

భక్తుల రద్దీ దృష్ట్యా కొత్త విధానానికి శ్రీకారం

సెల్ఫోన్ నిరోధక వ్యవస్థ, లగేజ్ స్కానర్ ఏర్పాటుపై పరిశీలన

12 లో



## వైయస్సార్సీపి అధికారిక ఫేస్‌బుక్ పేజీ తొలగింపు ప్రజాస్వామ్యానికి ముప్పు



**జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**

**జగ్గయ్యపేట జూన్ 15 మనం న్యూస్:** వైఎస్ఆర్సీపీ అధికారిక ఫేస్బుక్ పేజీ తొలగింపు ప్రజాస్వామ్యానికి ముప్పు అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. సోమవారం పట్టణ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో తన్నీరు మాట్లాడుతూ భారతదేశంలో వైఎస్ఆర్సీపీ అధికారిక ఫేస్బుక్ పేజీని అందుబాటులో లేకుండా చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమైన చర్య అని విమర్శించారు.ప్రతిపక్ష గొంతును అణచివేసే ప్రయత్నం ప్రజల సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే ప్రతిపక్ష పార్టీ సోషల్ మీడియా వేదికలను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మీడియా పరంగా అండగా లేకపోయినా సోషల్ మీడియా వేదిక బలమైన సైన్యం ఉందని, ఈ సోషల్ మీడియాని అధికార పార్టీ తట్టుకోలేక ఇలా ఎకౌంట్లన్నీ రిమూవ్ చేసే కార్యక్రమం చేపడుతుందని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గత నెల రోజులుగా డీఎస్సీ పైన, అమరావతి రైతుల పైన, రాష్ట్రంలో వివిధ నాయకులు పైన జరుగుతున్న దాడులు పైన పక్కా ఆధారాలతో అధికార వెబ్సైట్ ద్వారా బయటపడటంతో ఇది చూసి తట్టుకోలేక ఫేస్బుక్ పేజీని తొలగించే కార్యక్రమం కూటమి ప్రభుత్వం చేపట్టింది అని ఆరోపించారు. ప్రశ్నించే హక్కును హరించడం తగదు అని ప్రతిపక్షంగా ప్రభుత్వాన్ని ప్రశ్నించడం రాజ్యాంగబద్ధమైన హక్కు అని, ఆ హక్కును కాలరాయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. చట్టపరంగా నోటీసులు ఇవ్వకుండా చర్యలు అన్యాయం సంబంధిత చట్టాలు, నిబంధనలు పాటించకుండా సోషల్ మీడియా ఖాతాపై చర్యలు తీసుకోవడం సరైన విధానం కాదని పేర్కొన్నారు.

### భావ వ్యక్తీకరణ స్వేచ్ఛపై దాడి

సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజల అభిప్రాయాలను వ్యక్తపరిచే స్వేచ్ఛను హరించే ప్రయత్నాలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. వైఎస్ఆర్సీపీ అధికారిక ఫేస్బుక్ పేజీ తిరిగి అందుబాటులోకి వచ్చే వరకు న్యాయపరమైన పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అందరూ స్పందించాలి ప్రజాస్వామ్య విలువలు, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను కాపాడేందుకు అన్ని ప్రజాస్వామ్య శక్తులు ఏకమై ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, జగ్గయ్యపేట మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శ్యామల్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, వార్డు అధ్యక్షులు మన్నే అప్పారావు, పట్టణం ముస్లిం మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## నాస్డాక్ భాగస్వామ్యంతో ఎల్‌పీఎల్‌కు భారీ ఆర్థిక ఊతం

**గాంధీనగర్, జూన్ 15 మనం న్యూస్:** శ్రీలంకలో అత్యంత ప్రజాదరణ పొందిన టి20 టోర్నమెంట్లలో ఒకటైన లంక ప్రీమియర్ లీగ్ (ఎల్పీఎల్)కు భారీ ఆర్థిక మద్దతు లభించింది. ఎల్పీఎల్ ప్రమోటర్లు ఇన్నోవేటివ్ ప్రొడక్షన్ గ్రూప్ ఎఫ్లైడ్ ఎల్ఎల్సీ (ఐపీజీ) నాస్డాక్లో నమోదైన భాగస్వామి సంస్థతో వ్యూహాత్మక విలీనాన్ని పూర్తి చేసి కోట్లాది డాలర్ల పెట్టుబడులను సమీకరించినట్లు వెల్లడించింది. జూలై 10 నుంచి ప్రారంభంకానున్న ఎల్పీఎల్ ఆరో సీజన్కు ముందు వచ్చిన ఈ పరిణామం లీగ్ భవిష్యత్తు మరింత బలాన్నిస్తుందని నిర్వాహకులు భావిస్తున్నారు. అమెరికాకు చెందిన ఫ్లాష్ స్పోర్ట్స్ అండ్ మీడియా సంస్థతో ఆల్-స్టాక్ విలీనాన్ని పూర్తి చేసిన ఐపీజీ, ఎల్పీఎల్తో పాటు తమ టి20 లీగ్ వాణిజ్య హక్కులను నాస్డాక్లో నమోదైన యుజీఆర్ఓ వేదికలోకి తీసుకెళ్లింది. ఈ భాగస్వామ్యంతో రాబోయే రెండేళ్లలో ఎల్పీఎల్ అభివృద్ధికి 20 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించింది. దీంతో లీగ్ను మరింత విస్తృత స్థాయిలో నిర్వహించడంతో పాటు మీడియా, మార్కెటింగ్, వాణిజ్య పరంగా మరింత బలోపేతం చేసే అవకాశాలు ఏర్పడనున్నాయి. ఐపీజీ గ్లోబల్ వ్యవస్థాపకుడు, చైర్మన్ అనిల్ మోహన్ మాట్లాడుతూ ఈ పరిణామం వల్ల ఎల్పీఎల్కు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయని, పారదర్శకత, మూలధన లభ్యత, మెరుగైన పాలనా ప్రమాణాలతో ఫ్రాంచైజీల విలువ పెంచేందుకు కృషి చేస్తామని తెలిపారు. మరోవైపు, ఫ్లాష్ స్పోర్ట్స్ అండ్ మీడియా సీఈఓ బ్రాడ్లీ నాట్రాస్ ఈ విలీనం ద్వారా పలు దేశాల్లో క్రికెట్ వాణిజ్య అవకాశాలను వేగవంతం చేయగలమని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కూటమి పాలనలో బీసీలకు రక్షణ కరవు



**ఆంధ్రప్రదేశ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోను దుర్గా నరేష్**

**గాంధీనగర్ జూన్ 15 మనం న్యూస్:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై ఆంధ్రప్రదేశ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ ప్రెసిడెంట్ బోను దుర్గా నరేష్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు రక్షణ లేకుండా పోయిందని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకపోగా అభివృద్ధి గురించి ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటన్నారు. బీసీల నాయకుడు మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావును కావాలనే లిక్కర్ కుంభకోణంలో ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం రాజకీయ కక్ష్య సాధింపులు మానుకుని ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బోను దుర్గా నరేష్ డిమాండ్ చేశారు. విజయవాడలోనీ తన నివాసంలో ఆంధ్రప్రదేశ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ ప్రెసిడెంట్ బోను దుర్గా నరేష్ మీడియాతో మాట్లాడారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినప్పటికీ ఎటువంటి అభివృద్ధి కనపడటం లేదని పేర్కొన్నారు. కూటమి నాయకులు అభివృద్ధి చేయకపోగా అభివృద్ధి గురించి ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టడం సబబు కాదన్నారు. 45 సంవత్సరాల అనుభవం కలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన విజన్ చూపిస్తారని ప్రజలు నమ్మి ఓటు వేశారని, కానీ ఆయన దృష్టి సోషల్ మీడియాలో ఎవరు ఏ పోస్టులు పెడుతున్నారు వారిపైన ఎటువంటి కేసులు పెట్టాలి అనే దానిపైన ఉందని విమర్శలు గుప్పించారు. ఇటీవల బీసీల బలమైన నాయకుడు కారుమూరి నాగేశ్వరరావును మద్యం కుంభకోణంతో ఎటువంటి సంబంధం లేకపోయినా కూటమి ప్రభుత్వం కావాలనే ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. అతని కుటుంబ సభ్యులను కూడా అవమానిస్తూ కక్ష సాధింపులకు దిగుతున్నారని పేర్కొన్నారు. నాగేశ్వరావు కుటుంబంలోని మహిళలను నడిరోడ్డుపై గంటల తరబడి నుంచోబెట్టి సంబంధంలేని విషయాల గురించి ప్రశ్నించడం ఏమిటని మండిపడ్డారు. రాష్ట్రంలో పెరుగుతున్న నేరాల రేటు, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కార్మికులను నిర్లక్ష్యం చేయడం, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి సంక్షేమ కార్యక్రమాలను నిలిపివేసిన విషయం ప్రభుత్వానికి కనిపించడం లేద అని ఆయన విమర్శించారు.ఈ అన్యాయాలు కొనసాగితే అవి కూటమి నేతల రాజకీయ పతనానికి దారితీస్తుందని ఆయన హెచ్చరించారు. బీసీ వర్గాల భద్రత విషయంలో జవాబుదారీతనం, వాగ్దానం చేసిన ప్రభుత్వ రాయితీలను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేసారు. ప్రశ్నిస్తాను అన్న పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఏం చేస్తున్నారని నిలదీశారు.. 30 వేల మంది మహిళలు రాష్ట్రంలో మిస్ అయ్యారని పదేపదే విమర్శించిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు వారిని వెతికి తీసుకురావాలన్నారు.

## పబ్లిసిటీ కోసమే పవన్ కళ్యాణ్ , సామినేని ఉదయభాను లపై అనుచిత వ్యాఖ్యలు

**పవన్ కళ్యాణ్, పైన సామినేని ఉదయభాను పైన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన జనసేన నాయకులు**



**జగ్గయ్యపేట జూన్ 15 మనం న్యూస్:** పబ్లిసిటీ కోసం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పైన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను పైన వైసిపి నేత అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని జనసేన నేతలు అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జనసేన నాయకులు మాట్లాడుతూ,ఇటీవల ఓ సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత ఇంటూరి రాజగోపాల్ (చిన్నా) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ సామినేని ఉదయభాను పై చేసిన అసభ్యకర, వ్యక్తిగత వ్యాఖ్యలను జగ్గయ్యపేట జనసేన నాయకులు తీవ్రంగా ఖండించారు. రాజకీయంగా ప్రజల మద్దతు కోల్పోయిన కొందరు నాయకులు కేవలం పబ్లిసిటీ కోసం వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన నాయకులు వ్యక్తిగత విమర్శలు, అనుచిత వ్యాఖ్యలతో రాజకీయ సంస్కృతిని దిగజార్చడం బాధాకరమన్నారు. ఇంటూరి రాజగోపాల్ చేసిన వ్యాఖ్యలు జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని పేర్కొన్నారు. రాజకీయాల్లో విభేదాలు సహజమే అయినప్పటికీ, వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలం ఉపయోగించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలను జనసేన పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని, ఇంటూరి రాజగోపాల్ (చిన్నా) క్షమాపణలు చెప్పాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై చర్చించకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం వైసీపీ నాయకుల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని జనసేన నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు వీర మహిళలు పాల్గొన్నారు.

## మహిళల స్వయం ఉపాధికి జూట్ బ్యాగుల తయారీ , శిక్షణ ఎంతో ఉపయోగకరం

**గుమ్మడి దూరు లో జూట్ బ్యాగుల ప్రదర్శన ప్రారంభించిన ఎమ్మెల్యే రాజగోపాల్**



**జగ్గయ్యపేట జూన్ 15 మనం న్యూస్:** పర్యావరణ పరిరక్షణతో పాటు మహిళల ఆర్థిక స్వావలంబనకు దోహదపడే జూట్ బ్యాగుల తయారీ కార్యక్రమాలను ప్రతి గ్రామంలో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని జగ్గయ్యపేట శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. పెనుగంచిప్రోలు మండలం గుమ్మడిదూరు గ్రామంలోని ఎంపీపీ పాఠశాల ఆవరణలో మహిళలు జూట్ బ్యాగుల తయారీ శిక్షణ అనంతరం ఏర్పాటు చేసిన జూట్ బ్యాగుల ప్రదర్శనశాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రదర్శనశాలను సందర్శించి మహిళలు తయారు చేసిన వివిధ రకాల జూట్ బ్యాగులను పరిశీలించిన ఎమ్మెల్యే రాజగోపాల్ వారి పనితీరును అభినందించారు. మహిళల్లో నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. మహిళలను మరింతగా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆయన స్వయంగా్మ500 చెల్లించి ఒక జూట్ బ్యాగును కొనుగోలు చేశారు. దీంతో అక్కడున్న మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని, దానికి ప్రత్యామ్నాయంగా జూట్ బ్యాగుల వినియోగాన్ని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని సూచించారు. జూట్ బ్యాగులు పర్యావరణ హితమైనవే కాకుండా గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. గుమ్మడిదూరు గ్రామంలో ఇలాంటి వినూత్న కార్యక్రమం ప్రారంభం కావడం అభినందనీయమని అన్నారు. మున్నేరు డ్యామ్ చైర్మన్ పొన్నం బాలాజీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడడం సంతోషకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముడి పదార్థాల ఎంపిక, కుట్టు విధానాలు, డిజైనింగ్, మార్కెటింగ్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చి మహిళలను స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించారు. శిక్షణ అనంతరం మహిళలు స్వయంగా తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శనకు ఉంచడం విశేషంగా నిలిచింది. జిల్లా సమైక్య మహిళా అధ్యక్షురాలు కందుల కల్పన సహకారంతో పాటు పొన్నం బాలాజీ, విజయలక్ష్మి ల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. గ్రామీణ మహిళల అభివృద్ధి కోసం వారు చేస్తున్న కృషిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ప్రదర్శనశాలను సందర్శించిన ప్రజలు మహిళలు తయారు చేసిన జూట్ బ్యాగులను కొనుగోలు చేసి ప్రోత్సహించారు. భవిష్యత్తులో ఈ ఉత్పత్తులను విస్తృత స్థాయిలో మార్కెటింగ్ చేసి మరింత మందికి ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ మహిళలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో ప్రతి ఒక్క వైసీపీ ఓటును కాపాడాలి



**▶▶ జగ్గయ్యపేట ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**

**జగ్గయ్యపేట, జూన్ 15 మనం న్యూస్ః** రాష్ట్రవ్యాప్తంగా జూన్ 15 నుంచి జూలై 14 వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఖిఐఖ) కార్యక్రమాలో బి ఎల్ ఏ లు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు జగ్గయ్యపేట నియోజకవర్గం లోని 222 బూతుల్లో అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండి ప్రతి ఓటును క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా బీఎల్ఓల ద్వారా అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. అదేవిధంగా, చనిపోయిన వారి పేర్ల తొలగింపు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిపోయిన వారి ఓట్ల తొలగింపు, దొంగ ఓట్ల తొలగింపు, కొత్త అర్హులైన ఓటర్ల నమోదు వంటి అంశాలను నిబంధనల ప్రకారం బీఎల్ఏల ద్వారా బీఎల్ఓలకు తెలియజేసి పూర్తి చేయాలని తెలిపారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు జరగకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, అధికార కూటమి పార్టీకి చెందిన వ్యక్తులు ప్రలోభాలకు గురిచేసి దొంగ ఓట్లను చేర్చే ప్రయత్నాలు చేసినా లేదా ఇతర అక్రమాలు జరిగినా వెంటనే సంబంధిత తహసీల్దార్ కార్యాలయానికి లేదా జగ్గయ్యపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి సమాచారం అందించాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా కీలకమని, ప్రతి ఓటు విలువైనదని, అందరూ బాధ్యతగా ఈ కార్యక్రమంలో పాల్గొని పారదర్శక ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలని తన్నీరు నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఫిరోజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు బూడిద నర్సింహారావు, రైతు విభాగం నేత నంబూరు రవి తదితర నేతలు పాల్గొన్నారు.


# స్కేలర్లో నైపుణ్యాలకు పదును..

**▶▶ 7 నెలల్లోనే 300% వేతన పెంపు సాధించిన యువ ఇంజనీర్**

**గాంధీనగర్, జూన్ 15 మనం న్యూస్:** ఇంజనీరింగ్ పూర్తయ్యాక సరైన ఉద్యోగావకాశాలు దక్కక నిరాశలో ఉన్న ఆంధ్రప్రదేశ్ యువకుడు పట్టుదలతో ఐటీ రంగంలో అడుగుపెట్టి, కేవలం ఏడు నెలల్లోనే 300 శాతానికి పైగా వేతన పెంపు సాధించి స్ఫూర్తిదాయకంగా నిలిచాడు. ఆంధ్రప్రదేశ్కు చెందిన బెండు మనోహర్ నాయుడు ఈ అరుదైన విజయాన్ని సాధించాడు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ) పూర్తి చేసిన అనంతరం కోర్ ఎలక్ట్రానిక్స్ రంగంలో ఉద్యోగం కోసం మనోహర్ దాదాపు ఏడాది పాటు ప్రయత్నించినప్పటికీ ఆశించిన అవకాశం రాలేదు. తోటి విద్యార్థులు ఉద్యోగాల్లో స్థిరపడుతుండగా, తాను వెనుకబడిపోయాననే భావనతో కొంతకాలం అయోమయంలో గడిపాడు. అయితే భవిష్యత్తును కొత్త దిశలో మలుచుకోవాలనే సంకల్పంతో ఐటీ రంగంపై దృష్టి సారించాడు. కంప్యూటర్ సైన్స్ నేపథ్యం లేకపోయినా సాఫ్ట్వేర్ రంగంలో రాణించాలని నిర్ణయించుకున్న మనోహర్, అవసరమైన నైపుణ్యాల కోసం 'స్కేలర్' అందిస్తున్న సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ ప్రోగ్రామ్లో చేరాడు. కోడింగ్ పూర్తిగా కొత్త అంశం కావడం, తీవ్రమైన పోటీ ఉండటం సవాళ్లుగా మారినా, ప్రతిరోజూ కనీసం ఒక కోడింగ్ సమస్య పరిష్కరించాలని లక్ష్యంగా పెట్టుకుని నిరంతరం శ్రమించాడు. కుటుంబ సభ్యుల మద్దతు కూడా అతనికి బలంగా నిలిచింది. అతని కృషికి ఫలితంగా ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీలో సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ ఇంజనీర్-1 (ఎస్డీఈ-1)గా ఉద్యోగం సాధించాడు. ఉద్యోగంలో చేరిన కేవలం ఏడు నెలల వ్యవధిలోనే అతని వేతనం 300 శాతానికి పైగా పెరగడం విశేషం. పట్టుదల, నైపుణ్యాభివృద్ధి ఉంటే వైఫల్యాలను విజయాలుగా మలుచుకోవచ్చని మనోహర్ ప్రయాణం చాటిచెబుతోంది.

# మినీ ఎల్ఈడీ సాంకేతికతతో షావోమి టీవీ ఎఫ్ఎక్స్ సిరీస్ విడుదల

**గాంధీనగర్ జూన్ 15 మనం న్యూస్:** గృహ వినోద అనుభవాన్ని మరింత మెరుగుపరిచే లక్ష్యంతో అంతర్నిర్మిత ఫైర్ టీవీ సౌకర్యంతో కూడిన కొత్త షావోమి టీవీ ఎఫ్ఎక్స్ మినీ ఎల్ఈడీ సిరీస్ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు షావోమి ఇండియా ప్రకటించింది. 43, 55, 65, 75 అంగుళాల తెర పరిమాణాల్లో లభించే ఈ టెలివిజన్లు మినీ ఎల్ఈడీ సాంకేతికత, మెరుగైన ధ్వని వ్యవస్థ, స్మార్ట్ ఫీచర్లు, నిరంతరాయ వినోదాన్ని ఒకే వేదికపై అందించేలా రూపొందించినట్లు తెలిపింది. ఈ సిరీస్లో క్యూడీ మినీ ఎల్ఈడీ సాంకేతికతతో పాటు 4కే అల్ట్రా హెచ్డీ స్పష్టత, హెచ్డీఆర్10 ప్లస్, ఫిల్మ్మేకర్ మోడ్ వంటి సదుపాయాలు ఉన్నాయి. చిత్రాల నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు వివిడ్ పిక్చర్ ఇంజిన్ 2ను ఉపయోగించినట్లు సంస్థ వెల్లడించింది. క్రీడలు, గేమింగ్ వంటి వేగవంతమైన కంటెంట్ కోసం కదలికలను సున్నితంగా చూపించే మెమ్సీ, తక్కువ ఆలస్య స్పందన మోడ్ (ఏఎల్ఎల్ఎం), కొన్ని మోడళ్లలో 120 హెర్ట్జ్ మద్దతు అందుబాటులో ఉంటాయని పేర్కొంది. డాల్బీ ఆడియో, డీటీఎస్, డీటీఎస్ వర్చువల్ సాంకేతికతలతో మెరుగైన ధ్వని అనుభవాన్ని కల్పించేలా ఈ టీవీలను రూపొందించినట్లు కంపెనీ తెలిపింది. ఫైర్ టీవీ అంతర్నిర్మిత సౌకర్యంతో ప్రైమ్ వీడియో, నెట్ఫ్లిక్స్, యూట్యూబ్ తదితర వేదికల వినోదాన్ని ఒకేచోట వీక్షించవచ్చని, అలెక్సా వాయిస్ సౌకర్యంతో వాయిస్ ద్వారా నియంత్రణ సాధ్యమవుతుందని పేర్కొంది. ఈ సిరీస్ జూన్ 11 నుంచి ఎంఐ వెబ్సైట్, అమెజాన్, షావోమి విక్రయ కేంద్రాలు, ఇతర దుకాణాల్లో అందుబాటులో ఉంటుందని కంపెనీ వెల్లడించింది. ప్రారంభ ధర రూ.29,999గా నిర్ణయించినట్లు తెలిపింది.




# ఢిల్లీలో నిర్వహించిన సేన ప్రస్థానం



**▶▶ జాతీయ సమైక్యత కోసం కార్యక్రమంలో పాల్గొన్న సామినేని ఉదయభాను**

జగ్గయ్యపేట జూన్ 15 మనం న్యూస్ ః ఢిల్లీ వేదికగా సేన ప్రస్థానం -జాతీయ సమైక్యత కోసం కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన సేన ప్రస్థానం - జాతీయ సమైక్యత కోసం కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను రాష్ట్ర జనసేన పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. దేశ సమగ్రత, జాతీయ ఐక్యత మరియు జనసేన పార్టీ భావజాల విస్తరణ లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేశభక్తి, జాతీయ సమైక్యత అంశాలపై పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేసిన ప్రసంగాన్ని ఉదయభాను ఆసక్తిగా ఆలకించారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన జనసేన నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొని జాతీయ సమైక్యతకు జనసేన పార్టీ కట్టుబాటును చాటిచెప్పారు. ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ, దేశ ప్రయోజనాలు మరియు జాతీయ సమగ్రతకు జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని, పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన భావజాలాన్ని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# వంద పడకల ఆసుపత్రి అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి



**▶▶ నాణ్యతను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**▶▶ ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తో కలిసి పనుల పురోగతి పరిశీలన**

**▶▶ ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యమని వెల్లడి**

**నందిగామ,జూన్15(మనం న్యూస్)ః** నందిగామలో నిర్మాణంలో ఉన్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి పనులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సోమవారం నాడు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శివనాథ్ చిన్ని, మాజీ మంత్రి మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతి, నిర్మాణ నాణ్యత, చేపడుతున్న సౌకర్యాలపై వారు అధికారులతో పాటు కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అలాగే పనుల నాణ్యత, పనితీరుపై స్థానిక ప్రజల అభిప్రాయాలను సేకరించి, ప్రజలకు ఉపయోగపడే విధంగా అత్యుత్తమ ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, నందిగామ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వంద పడకల ఆసుపత్రి పూర్తయితే స్థానిక ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత చేరువ అవుతాయని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అన్ని సౌకర్యాలతో ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, వైద్యశాఖ అధికారులు, ఇంజినీరింగ్ విభాగం అధికారులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# తంగిరాల ప్రభాకర్ రావుకి ఘన నివాళులు



**నందిగామ,జూన్15(మనం న్యూస్)ః** దివంగత మాజీ శాసనసభ్యులు, కీర్తిశేషులు తంగిరాల ప్రభాకర్ రావు 12వ వర్ధంతి సందర్భంగా సోమవారం నందిగామ గాంధీ సెంటర్లో ఘనంగా జరిగినది. ఈ సందర్భంగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శివనాథ్ (చిన్ని), మాజీ మంత్రి మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు తో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తంగిరాల ప్రభాకర్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తంగిరాల ప్రభాకర్ రావు ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని రాజకీయాలను ప్రజాసేవకు వేదికగా మలిచిన గొప్ప నాయకుడని కొనియాడారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొని ప్రజలకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ప్రజల పట్ల ప్రేమ, సేవా తత్వం, సామాజిక బాధ్యతలతో కూడిన రాజకీయాలకు తంగిరాల ప్రభాకర్ రావు ప్రతీకగా నిలిచారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వర్గీయ తంగిరాల ప్రభాకర్ రావు సేవలను స్మరించుకున్నారు

## తంగిరాల ప్రభాకర్రావు స్ఫూర్తితో మెగా రక్తదాన శిబిరం



▶▶ రక్తదానం మహాదానం..

▶▶ సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

▶▶ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ,జూన్15(మనం న్యూస్): దివంగత శాసనసభ్యులు, కీర్తిశేషులు తంగిరాల ప్రభాకర్రావు 12వ వర్ధంతి సందర్భంగా ఆయన ఘాటు వద్ద ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సందర్శించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు, వైద్య సిబ్బంది మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య రక్తదాతలను అభినందిస్తూ, రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం కలుగుతుందని అన్నారు. నాన్న ప్రజాసేవకు అంకితమైన నాయకుడని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని పేర్కొన్నారు.విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు రక్తదాన శిబిరం నిర్వహించిన నిర్వాహకులను అభినందించి, యువత పెద్ద ఎత్తున రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొని మానవత్వాన్ని చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కూటమి నేతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతులు సేంద్రియ ఎరువులపై అవగాహన పెంచుకోవాలి

▶▶ శాస్త్రవేత్త డా నవీన్

హనుమాన్ జంక్షన్:జూన్ 15: ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటశాల వారు బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం యొక్క శాస్త్రవేత్త డా.బి.నవీన్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు పొలం సంరక్షణ ప్రచార కార్యక్రమం (ఖేత్ బాచావో అభియాన్) సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రసాయన ఎరువులతో పాటు పచ్చి రొట్ట ఎరువులు,సేంద్రీయ ఎరువులు మరియు జీవన ఎరువులు వినియోగించు విధానముపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అంతేకాకుండా పచ్చి రొట్ట ఎరువులు,పశువుల ఎరువు వేయడం వలన నేలలో సేంద్రీయ కర్బనం శాతం పెరుగుతుందని జీవన ఎరువులు వివిధ పంటలలో తక్కువ ఖర్చుతోవరి ,మినుము, కూరగాయ మొక్కలకు మరియు ఇతర పంటలకు వినియోగించుకోవచ్చునని తద్వారా నేలలో సూక్ష్మజీవుల సంఖ్య పెరుగుతాయని తద్వారా నేలలో ఉన్న పోషకాలు కరిగి మొక్కలకు పోషకాలు అందించడం



మరియు భూమి సారం పెరగడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త డా.నవీన్, మండల వ్యవసాయ అధికారి బత్తిన రంగనాథ బాబు, వి.ఎ.ఎ.జి విజయ్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

## షాడో ఎమ్మెల్యే ధన దాహానికి - కక్కుర్తికి...



▶▶ వీరులపాడు మండలం వారం రోజులగా తాగునీరు లేక గొంతెండుతుంది

▶▶ డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు

విజయవాడ,జూన్15(మనం న్యూస్): జిల్లా కలెక్టర్ డా. జి .లక్ష్మీశ ఐఏఎస్ ని కలిసి పైపులైన్ (డీల్) ధ్వంసం ఘటనపై ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు. రూ.50 లక్షల డీల్ లో భాగంగా... పైపులైన్ ధ్వంసం చేసి... 12 గ్రామాల ప్రజలకు తాగునీరు లేకుండా చేసి... అవినీతి సొమ్ము కోసం... ఆ ధనం తో సంపద సృష్టి లో భాగంగా పైపులైన్ పగలగొట్టి - మార్చడానికి ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఒకపక్క మండలం లోని 12 గ్రామాల ప్రజలు తాగునీరు లేక అల్లాడుతున్నా... పట్టించుకోకుండా... అక్రమార్జనే ధ్యేయంగా - స్థానిక ప్రజాప్రతినిధి - ఆమె అనుచరుడు షాడో ఎమ్మెల్యే ఈ దుర్మార్గ చర్యలో భాగమయ్యారు.చెవిటికల్లు పైలెట్ ప్రాజెక్టు నుండి కంచికచర్ల పట్టణ మీదుగా వీరులపాడు మండలానికి తాగునీరు సరఫరా అయ్యే పైపులైను రైతు పొలంలో కింద నుండి వెళ్తుంది.. ఆ రైతు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు పొలం అమ్మడంతో.. విషయం తెలుసుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు అభ్యంతరం చెప్పడంతో... పైపులైను పగలగొట్టే కుట్రకు తెరలేపారు. గ్రావిటీతో సరఫరా అయ్యే తాగునీటి పైపులైన్... ధ్వంసం చేసిన తర్వాత- రైతు పొలం నుంచి తప్పించి.. వంపులు తిప్పి మలుపులు, జాయింట్లు వేసి రోడ్డు పక్క నుంచి కలపాలని రంగం సిద్ధం చేశారు ... గ్రావిటీతో నేరుగా వెళ్ళే పైప్ లైన్ వంపులు తిప్పి జాయింట్లు వేస్తే ఆ వాటర్ ఫోర్స్ కు పైపులైను పగిలిపోయే అవకాశం ఉంది. ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడం చట్టరీత్యా నేరం.. ఎలాంటి అనుమతులు లేకుండా పైపులైను మార్చే ప్రయత్నం చేశారు. పక్క పొలం రైతులు ఆ ఒక్క పొలంలోనే ఎలా తీస్తారు. తీస్తే మా అందరికీ తీయాలి. మా పొలాల గుండా కూడా పైపులైన్ తొలగించాలని డిమాండ్ చేయడంతో... రూ.50 లక్షల డీల్ వెలుగులోకి వచ్చింది. కాంట్రాక్టర్ పేరు మీద పైపులు కొని... రూ.50 లక్షల అక్రమార్జన డీల్ పూర్తిచేసి.. మరలా ప్రభుత్వం నుండి పైప్ లైన్ పగిలింది- రిపేరు చేశామని.. ఆ నిధులు కూడా స్వాహా చేయడానికి... షాడో ఎమ్మెల్యే - కాంట్రాక్టర్ కలిసి ఆలోచన చేశారు.జరిగిన డీల్ కుట్ర అంతా జిల్లా కలెక్టర్ కి వివరించి.. ఫిర్యాదు చేయడం జరిగింది. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. పైపులను పగలగొట్టిన వారిపై కేసు పెట్టి - చర్యలు తీసుకోవాలని ఎస్ఈ ని ఆదేశించారు.. వారు ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూస్తాం. షాడో ఎమ్మెల్యే రాబందులా డబ్బుల కోసం - అక్రమ సంపాదనతో - సంపద సృష్టించడానికి... ఎంతటి నీచానికైనా దిగజారుతున్నారు. 12 గ్రామాల ప్రజలకు తాగునీరు లేకుండా చేసి... వీళ్ళు దాహార్తి తీర్చుకుంటున్నారు.. దీనిపై చర్యలు తీసుకోపోతే... కచ్చితంగా న్యాయపోరాటం కూడా చేస్తాం. ఈ కార్యక్రమంలో వీరులపాడు మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కంచికచర్ల పట్టణ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు ...

## ప్రధాన రహదారిపై గోవుల సంచారం

కంచికచర్ల,జూన్15(మనం న్యూస్): కంచికచర్ల లో రహదారులపై ఆవులు నిత్యం సంచరిస్తూ ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పదుల సంఖ్యలో గోవులు రోడ్లపై తిరుగుతుండటంతో ట్రాఫిక్కు అంతరాయం కలుగుతోందని వాహనదారులు అంటున్నారు. వాటి వల్ల ప్రమాదాల ముప్పు పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రహదారులపై తిరుగుతున్న గోవులను



గోశాలలకు తరలించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

## నందిగామలో కొత్త తరహా మోసం



షాక్ అయినవ్యాపారి

నందిగామ,జూన్15(మనం న్యూస్): నందిగామ పాత బస్టాండ్ పరిసరాల్లో ఓ కేటుగాడు కొత్త తరహా మోసానికి పాల్పడ్డాడు. ఓ దుకాణంలోకి వచ్చిన వ్యక్తి ఫోన్పే చేస్తానని నమ్మించి, తన ఫోన్ స్విచ్ ఆఫ్ అయిందని చెప్పి షాపు యజమాని మొబైల్ తీసుకున్నాడు. రూపాయి ట్రాన్స్ఫర్ అయిందో లేదో చూస్తానంటూ బయటకు వెళ్లి మాయమయ్యాడు.అనంతరం ఆ వ్యాపారి ఫోన్లోని యూపీఐ ఖాతా నుంచి ఏకంగా రూ.90 వేలను తన అకౌంట్కు బదిలీ చేసుకొని పరారయ్యాడు.

## నేటి నుంచి ప్రత్యేక ఆధార్ క్యాంపులు

ఎంపీడీవో ప్రసాదారావు



నందిగామ మండలంలో ఈ నెల 16 నుంచి 24 వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ప్రసాదారావు తెలిపారు. దాములూరు క్లస్టర్ గ్రామాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ క్యాంపులు అందుబాటులో ఉంటాయన్నారు. తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేషన్ చేసుకోవాల్సిన ప్రజలు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## దొంగే....దొంగ అన్నట్టుగా ఉంది వైఎస్ఆర్ సీపీ నాయకులు పరిస్థితి

కంచికచర్ల,జూన్14(మనం న్యూస్): అర్ధరాత్రి వేళ మీ అనుచరులతోనే పైపు లైను పగల కొట్టి మరల మీరే వచ్చి పైపులైన విషయంలో డ్రామాలు ఆడటం సరి అయినది కాదని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులతో పైపు లైను వేయటం జరిగిందని, ప్రభుత్వం ఇచ్చిన జీవో కాపీ కూడా చూడకుండా మాట్లాడటం వైయస్సార్సీపి నాయకుల పిచ్చి పరాకాష్ట చేరిందన్నారు. మీ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులనుపంపించి అర్ధరాత్రి వేళ పైపులను మీరే పగల కొట్టించి మరల మీరే పోలీస్ స్టేషన్ లోకేసులు పెట్టించడం విడ్డూరంగా ఉందని కోగంటి బాబు ఎద్దేవా చేశారు. వాటిని త్వరలోనే తేలుస్తామని హెచ్చరించారు. నందిగామ నియోజకవర్గంలో సంపద సృష్టించడం మీ



అన్నదమ్ములకే తెలుసునని అందుకే మిమ్ములను నందిగామ నియోజకవర్గ ప్రజలు ఇంట్లోనే కూర్చోబెట్టడం జరిగిందని ఇప్పటికైనా మీరు బుద్ధి తెచ్చుకొని మసులుకోవాలని తెదేపా నాయకులు తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు గుర్రం రామకృష్ణ, టౌన్ పార్టీ అధ్యక్షులు వేమా కిషోర్, మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుత్త ఓంకార్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అల్లడి కోటేశ్వరరావు, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ జానీ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శేషం కనకరత్నం, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రొంపిచర్ల శ్యాము, ఎస్సీ సెల్ నాయకులు శంకరరావు బర్రె ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# తంగిరాల ప్రభాకర్రావు సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు



**12వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**నందిగామ,జూన్15(మనం న్యూస్):** నందిగామ పట్టణంలోని రైతుపేటలో సోమవారం దివంగత మాజీ శాసనసభ్యులు, కీర్తిశేషులు తంగిరాల ప్రభాకర్రావు 12వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని, మాజీ మంత్రి మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు తో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తంగిరాల ప్రభాకర్రావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తంగిరాల ప్రభాకర్రావు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాజకీయ జీవితాన్ని కొనసాగించారని, నందిగామ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన గొప్ప ప్రజానాయకుడిగా ఆయనను గుర్తు చేసుకున్నారు.ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ తంగిరాల నాన్న ఆశయాలు, విలువలు నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజాసేవను మరింత సమర్థవంతంగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తంగిరాల ప్రభాకర్రావు సేవలను స్మరించుకున్నారు.

# తంగిరాల ప్రభాకర్ రావు కాంస్య విగ్రహం ఆవిష్కరణ

**పేదరికం నుంచి రాజకీయ శిఖరాల వరకు**

**ప్రజా సేవా తపస్సు స్మ తి**



**నందిగామ, (కీసర),జూన్15(మనం న్యూస్):** దివంగత మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు తంగిరాల ప్రభాకర్ రావు 12వ వర్ధంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహాన్ని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (చిన్ని) మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీలో ప్రభాకర్ రావు రాజకీయ వారసత్వాన్ని మరోసారి గుర్తు చేసింది. ప్రజల హదయాల్లో శాశ్వత స్థానం తంగిరాల ప్రభాకర్ రావు పేదరికం నుంచి అంచలంచలుగా ఎదిగి, రాజకీయ రంగంలో తన సేవలతో ప్రజల హ దయాలను గెల్చుకున్న నాయకుడు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, ఎంపీపీగా, జడ్పీటీసీగా పని చేసిన ఆయన చదువు కోసం పేద విద్యార్థులకు సాయం అందించడం ద్వారా సమాజ సేవకుడిగా కూడా గుర్తింపు పొందారు. సూర్యచంద్రులు ఉన్నంతకాలం దేవినేని వెంకటరమణ, తంగిరాల ప్రభాకర్ రావు ప్రజల హదయాలలో నిలిచిపోతారు అని ప్రతినిధులు స్మరించారు. ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ద్వారా తెలుగుదేశం పార్టీ ఆయన సేవలను గౌరవించింది. తంగిరాల సౌమ్య నాయకత్వంలో కుటుంబం ఆయన ఆదర్శాలను ముందుకు తీసుకెళ్తోందని నేతలు అభిప్రాయపడ్డారు. తంగిరాల ప్రభాకర్ రావు సేవలు కేవలం ఒక వ్యక్తి జీవితంతో ఆగిపోకుండా, తెలుగుదేశం పార్టీ ఆదర్శాలైన ప్రజా సేవ, పేదల ఆశలు నెరవేర్చడం వంటి అంశాలను ప్రతిబింబిస్తాయి. ఈ విగ్రహం స్థానికంగా కాకుండా, పార్టీ కార్యకర్తలకు స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తుందని రాజకీయ విశ్లేషకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని దివంగత నాయకుడికి ఘనమైన నివాళులు అర్పించారు.

# ఓటరు జాబితా సమగ్ర సర్వేకు శ్రీకారం

**26వ డివిజన్‌లో బీఎల్వోలు, బీఎల్‌పలతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన**

**విజయవాడ సెంట్రల్ జూన్ 15 ( మనం న్యూస్):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా సెంట్రల్ నియోజకవర్గం 26వ డివిజన్లో సోమవారం విస్తృత స్థాయిలో ఓటరు వివరాల పరిశీలన చేపట్టారు. సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు డివిజన్ కార్పొరేటర్ వల్లభనేని రాజేశ్వరి, డివిజన్ ఇన్చార్జి వల్లభనేని సతీష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మొదటి రోజు బీఎల్వోలు, బీఎల్ఏలు సమన్వయంతో డివిజన్లోని పది పోలింగ్ బూత్ల పరిధిలో ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓటరు జాబితాలో ఉన్న పేర్లను ధ్రువీకరించడంతో పాటు కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత పేర్ల నమోదు, చిరునామా మారిన వారి వివరాల సవరణ, మరణించిన వారి పేర్ల తొలగింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితా పూర్తిస్థాయిలో పారదర్శకంగా, ఖచ్చితంగా ఉండేందుకు ప్రభుత్వం చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఇంటింటికీ వచ్చే బీఎల్వోలకు సరైన సమాచారం అందించి సర్వేను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఓటరు జాబితా శుద్ధి ప్రక్రియ ద్వారా పోలింగ్ శాతం పెరగడమే కాకుండా



ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో డివిజన్లోని అన్ని బూత్ల పరిధిలో సర్వే కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు, బీఎల్వోలు, బీఎల్ఏలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్లలో పుస్తకాల విక్రయాలపై ఎస్ఎఫ్ఐ ఆగ్రహం




**నందిగామ,జూన్15(మనం న్యూస్:** నందిగామ లో ప్రైవేట్ పాఠశాలల్లో అక్రమంగా పాఠ్య పుస్తకాలు విక్రయించడంపై ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన తెలిపారు. స్థానిక ప్రైవేట్ పాఠశాల వద్దకు చేరుకొని, విద్యార్థులు, తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపే ఈ వ్యాపార విధానాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల సమస్యలను విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ, ప్రైవేట్ పాఠశాలల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు.

# జులై11 తేదీన జాతీయ లోక్ ఆదాలత్

**నందిగామ,జూన్15(మనం న్యూస్):** నందిగామలో జులై11 తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని 16వ అదనపు జిల్లా జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ పి.శ్రీనివాసరావు సూచించారు. క్రిమినల్, సివిల్, భూవివాదాలు, కుటుంబ కలహాలు, బ్యాంకు రుణాలు, చెక్ బౌన్స్, మోటార్ ప్రమాద పరిహారం తదితర కేసులను రాజీ మార్గంలో త్వరగా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. దీని వల్ల



సమయం, ధనం ఆదా అవుతుందన్నారు.

# చలనచిత్ర రంగాభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక



**ఏపీ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ తొలి బోర్డు సమావేశం**

**విజయవాడ తూర్పు, జూన్ 15 ( మనం న్యూస్):** రాష్ట్రంలో చలనచిత్ర, టెలివిజన్, నాటక రంగాల సమగ్రాభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించే దిశగా ఏపీ ఫిలిం, టెలివిజన్ మరియు నాటకరంగ అభివృద్ధి సంస్థ నూతన పాలకవర్గం తొలి బోర్డు సమావేశం సోమవారం విజయవాడలో నిర్వహించారు. ఫార్చ్యూన్ మురళి పార్క్ హోటల్లో జరిగిన ఈ సమావేశానికి సంస్థ ఛైర్మన్ పి. భరత్ భూషణ్ అధ్యక్షత వహించగా, మేనేజింగ్ డైరెక్టర్ కేవీస్ విశ్వనాథన్ పాల్గొన్నారు.సమావేశంలో రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పన, పెట్టుబడుల ఆకర్షణ, చిత్రీకరణకు అనుకూల వాతావరణం సృష్టించడం, కళాకారులు, సాంకేతిక నిపుణులకు ప్రోత్సాహకాలు అందించడం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. పరిశ్రమ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర రోడ్మ్యాప్ రూపొందించేందుకు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ తెలిపారు. బోర్డు డైరెక్టర్లలో ఒకరైన చిక్కాల మెహర్ రమేష్కుమార్ను ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేసే ప్రక్రియను పూర్తిచేసినట్లు వెల్లడించారు. బోర్డు సమావేశం అనంతరం జరిగిన ఎక్స్ట్రా ఆర్డినరీ జనరల్ మీటింగ్లో తీసుకున్న నిర్ణయాలను ప్రభుత్వానికి నివేదించినట్లు పేర్కొన్నారు. గతంలో ప్రకటించిన నంది అవార్డులు, భవిష్యత్తులో నిర్వహించాల్సిన నంది అవార్డుల ప్రదానోత్సవానికి సంబంధించిన విధివిధానాలు, సూచనలపై కూడా ప్రత్యేకంగా చర్చించినట్లు తెలిపారు. రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమను మరింత బలోపేతం చేయడంతో పాటు రంగానికి చెందిన వర్గాల అభివృద్ధికి కార్పొరేషన్ కృషి కొనసాగిస్తుందని సభ్యులు అభిప్రాయపడినట్లు చెప్పారు. సమావేశంలో డైరెక్టర్లు వై. ఝాన్సీ, సుమన్ తల్వార్, ఎస్. శివాజీ, చదలవాడ శ్రీనివాసరావు, బుర్రా సాయి మాధవ్, కందిమళ్ల సాంబశివరావు, వివేక్ కూచిభొట్ల, వి. సముద్ర, కే. ఉమామహేశ్వరరావు, ఎస్. వెంకటకృష్ణారెడ్డి, జి. రాజ్ వెంకటేశ్వర యాదవ్, డి. సత్యనారాయణ, దుర్గాప్రసాద్ సాహు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కార్యాలయం వద్ద కార్మికుల ధర్నా




**నందిగామ,జూన్15(మనం న్యూస్):** నందిగామ లేబర్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు సోమవారం ధర్నా నిర్వహించారు. సంక్షేమ బోర్డు ద్వారా 2019 వరకు అమలైన అన్ని పథకాలను పునరుద్ధరించా లన్నారు.సభ్యత్వం, రెన్యువల్, పథకాల దరఖాస్తులను ఆన్లైన్తో పాటు ఆఫ్లైన్లో కూడా స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, భవన నిర్మాణ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి



**ఓటర్ వెరిఫికేషన్‌లోపాల్గొన్న క్లస్టర్ ఇంచార్జి బత్తుల కొండా**

**విజయవాడ సెంట్రల్, జూన్ 15 ( మనం న్యూస్):** అర్హులైన ప్రతి భారతీయ పౌరుడికి ఓటు హక్కు కల్పించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని 62, 63వ డివిజన్ల క్లస్టర్ ఇంచార్జి బత్తుల కొండా సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయా డివిజన్లలో నిర్వహిస్తున్న ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు), బూత్ లెవల్ ఏజెంట్లతో (బీఎల్ఏలు) కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను ధృవీకరించారు. ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు హక్కు కలిగి ఉన్నవారి పేర్లు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారినవారి వివరాలు, మరణించిన ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించే చర్యలను వేగవంతం చేయాలని బీఎల్వోలకు సూచించారు.

అదే సమయంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హ భారతీయ పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఓటరు జాబితా స్వచ్ఛత, పారదర్శకత కోసం ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈడ్పుగంటి కిషోర్, మెహర్, జానీ పాల్గొన్నారు.

# 'జీరో డెత్ డ్యూ టు డయేరియా' లక్ష్యం

**కలెక్టర్ లక్ష్మీశ..**

**విజయవాడ,జూన్,15,(మనం న్యూస్):** సోమవారం జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ వారి చేతుల మీదుగా, పిల్లల్లో వచ్చు అతిసారాన్ని, నివారించుటకు, ఈనెల 16వ తేదీ నుండి జూలై 31వ తేదీ వరకు, నిర్వహించు స్టాప్ డయేరియా ' కార్యక్రమం యొక్క వాల్ పోస్ట్ ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పుట్టినది మొదలు ఐదు సంవత్సరాలలో పిల్లలు ఎవరూ కూడా ఈ డయారియాతో మరణించకుండా 'జీరో డెత్ డ్యూ టు డయేరియా' లక్ష్యంతో నిర్వహించాలని, ఈ వయసు పిల్లలు ఉన్న ప్రతి ఇంటికి, జింక్ టాబ్లెట్లు మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంచి ఇవ్వాలని, త్రాగునీటి పరిశుభ్రతను తెలియజేయాలని, ఇదే విధంగా చేతులు పరిశుభ్రతను



తెలుపుతూ డెమోన్స్ట్రేషన్ చేసి, తెలియజేయాలని ఇందుకు ప్రతి ఒక్క ఏఎన్ఎం, ఆశ నడుంబిగించి, ప్రతి ఒక్కరికి, మరియు ప్రతి తల్లికి ఆరోగ్య విద్యా బోధన చేయాలని, ఐసిడిఎస్ మరియు గ్రామీణ ప్రాంతాల్లోని వివిధ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్విరామంగా లక్ష్యసాధనకు, కృషి చేస్తూ నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమమునకు జాయింట్ కలెక్టర్ ఇలక్కియా , డిఆర్ఓ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఇందువతి దేవి, జిల్లా ఇమ్యూనికేషన్ అధికారి డాక్టర్ శరత్ బాబు, జిల్లా మలేరియా అధికారి రాజు నాయక్, డాక్టర్ సుమన్, డాక్టర్ సునీల్ పాల్గొనడం జరిగినది.

# గుంటూరు బస్టాండ్ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ పరిస్థితులను పరిశీలించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమర్థవంతమైన ట్రాఫిక్ నిర్వహణ కొరకు ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేసిన గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్



**గుంటూరు జూన్ 15 (మనం న్యూస్ ప్రతినిధి):** గుంటూరు నగరంలోని ప్రధాన రద్దీ ప్రాంతమైన గుంటూరు బస్టాండ్ పరిసరాల్లో ట్రాఫిక్ పాయింట్లను సోమవారం గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా బస్టాండ్ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ నిర్వహణ,వాహనాల రాకపోకలు పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది,ప్రజల సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.తనిఖీలలో భాగంగా ప్రైవేట్ బస్సుల డ్రైవర్లు,కండక్టర్ల డ్రైవింగ్ లైసెన్సులు మరియు సంబంధిత పత్రాలను పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు. ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని,ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు. బస్టాండ్ ఎదురుగా ఉన్న రహదారులపై ట్రాఫిక్కు అంతరాయం కలిగించే విధంగా ఉన్న ఆక్రమణలను,షాపుల ముందు రహదారిని ఆక్రమించి ఏర్పాటు చేసిన ఇతర అడ్డంకులను తొలగించి వాహనాలు మరియు పాదచారుల రాకపోకలకు అనుకూలంగా మార్గాన్ని సుగమం చేయాలని సూచించారు.అనంతరం ట్రాఫిక్ రూట్లలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి, అన్ని కెమెరాలు సమర్థవంతంగా పనిచేసేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ, నేరాల నిరోధకత మరియు ప్రజా భద్రతలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని పేర్కొన్నారు.గుంటూరు బస్టాండ్ ప్రాంతం ఎల్లప్పుడూ అధిక రద్దీతో కూడుకున్న ప్రాంతమని, అందువల్ల శాంతి భద్రతల పోలీసులు మరియు ట్రాఫిక్ పోలీసులు పరస్పర సమన్వయంతో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా రద్దీ ఎక్కువగా ఉండే సమయంలో అదనపు సిబ్బందిని నియమించి ట్రాఫిక్ జామ్లు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నిర్వహణ చేపట్టాలని,అత్యవసర వాహనాలకు నిరంతరం మార్గం కల్పించాలని నగర ట్రాఫిక్ డీఎస్పీ,ఈస్ట్ వెస్ట్ ట్రాఫిక్ సీఐలకు ఎస్పీ స్పష్టమైన సూచనలు చేశారు.నగర ట్రాఫిక్ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ ఎస్పీ తో పాటు ఈస్ట్ సబ్ డివిజన్ ఇంచార్జి డిఎస్పీ శ్రీనివాసరెడ్డి, ట్రాఫిక్ డిఎస్పీ బెల్లం శ్రీనివాస్,ఈస్ట్ ట్రాఫిక్ సీఐ అశోక్ కుమార్, వెస్ట్ ట్రాఫిక్ సీఐ సింగయ్య,ఎస్బి -2 సీఐ మల్లిఖార్జునరావు,ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేక దృష్టి

**జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ప్రభుత్వానికి, ఉద్యోగులకు మధ్య వారధిగా సమావేశం నిర్వహణ**

**విజయవాడ,జూన్,15,(మనం ప్రతినిధి):** జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టిసారించి, పరిష్కరించేందుకు కృషిచేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో వివిధ ఉద్యోగ సంఘాల నేతలతో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులు వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలను, అభిప్రాయాలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఉద్యోగ సంఘాల ప్రతినిధులు 92 అంశాలను ప్రస్తావించారు. ప్రధానంగా ఏఎన్ఎం (గ్రేడ్-3)లపై పని ఒత్తిడి, అన్ని శాఖల్లో నాలుగో తరగతి ఉద్యోగ ఖాళీల భర్తీ, ఉద్యోగులు, పెన్షనర్లకు ఈహెచ్ఎస్ పటిష్ట అమలు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల మెడికల్ రీయింబర్స్మెంట్లో జాప్యం, అర్హులైన వారికి కారుణ్య నియామకాలు, సరైన విచారణ లేకుండా క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం, జిల్లాస్థాయిలో క్రీడల నిర్వహణ, బస్సు డిపోల్లో మహిళా ఉద్యోగులకు సౌకర్యాల కల్పన తదితర అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ అనేది ప్రభుత్వానికి, ఉద్యోగులకు మధ్య సామరస్యపూర్వకమైన సంబంధాలను పెంపొందించడానికి, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి ఏర్పాటైన ఒక అధికారిక వేదికని.. ఉద్యోగుల సమస్యలపై చర్చించి పరిష్కారాలను కనుగొనడానికి ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో పరిష్కరించగల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, మిగిలిన అంశాలను సమావేశ మినిట్స్ రూపంలో రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. సమావేశంలో డీఆర్వో లక్ష్మీనరసింహంతో పాటు ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్, స్టేట్ టీచర్స్ యూనియన్, ఏపీ ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్, ఏపీ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్, ఏపీ టీచర్స్ ఫెడరేషన్-1938, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఏపీ గవర్నమెంట్ వెహికల్స్ డ్రైవర్స్ సెంట్రల్ అసోసియేషన్, ఆల్ ఏపీ గవర్నమెంట్ క్లాస్ - 4 ఎంప్లాయిస్ సెంట్రల్ అసోసియేషన్, ఏపీ కోపరేటివ్ సర్వీస్ అసోసియేషన్, ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్, స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్, ఏపీ పీటీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్, ఏపీ పీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.



# రాజధాని ప్రాంత అభివృద్ధి పనులకు పటిష్ట భద్రత కల్పిస్తున్నాం

**నిర్భయంగా పనులు కొనసాగించండి**

**గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్**



**ºంటూరు జూన్ 15( మనం న్యూస్ ప్రతినిధి):** గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో నేడు రాజధాని ప్రాంతంలో వివిధ అభివృద్ధి, నిర్మాణ పనులు నిర్వహిస్తున్న సంస్థలు మరియు కాంట్రాక్టర్ల ప్రతినిధులతో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ వకుల్ జిందాల్, ఐపీఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. రాజధాని ప్రాంత అభివృద్ధి పనులు చేయుచున్న కేఎంవి ప్రాజెక్ట్స్, సపోర్ట్ జి, భీమా ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఎన్సిసిలిమిటెడ్,బి ఎస్ సి పి ఎల్,ఆర్ వి ఆర్,బి ఎస్ ఆర్ కంపెనీలకు,ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా కొనసాగేందుకు గుంటూరు జిల్లా పోలీస్ శాఖ తరఫున అవసరమైన అన్ని భద్రతా సహాయ సహకారాలు అందించబడతాయని తెలిపారు. పనుల నిర్వహణలో భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని సూచించారు. నిర్మాణ పనులు జరుగుతున్న ప్రదేశాలు, మెటీరియల్ నిల్వ కేంద్రాలు (స్టాక్ పాయింట్లు) మరియు ఇతర కీలక ప్రాంతాల్లో తగిన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ఫెన్సింగ్, సమర్థవంతమైన లైటింగ్, సీసీ కెమెరాల ఏర్పాటు, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది నియామకం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.అదేవిధంగా,ఇతర రాష్ట్రాల నుండి పనుల నిమిత్తం వచ్చే కార్మికుల పూర్తి వివరాలను నమోదు చేసుకోవడంతో పాటు వారి ప్రవర్తన,నేపథ్యంపై పర్యవేక్షణ ఉండాలని సూచించారు. అదే సమయంలో సంస్థలు కూడా తమ భద్రతా వ్యవస్థను మరింత పటిష్టం చేసుకుని అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. రాజధాని ప్రాంత అభివృద్ధి పనులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా శాంతిభద్రతలను పరిరక్షించడంతో పాటు అవసరమైన భద్రతా చర్యలను గుంటూరు జిల్లా పోలీస్ శాఖ సమర్థవంతంగా అమలు చేస్తుందని ఎస్పీ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో తుళ్లూరు డీఎస్పీ మురళీకృష్ణ, ఎస్బి డీఎస్పీ అలహరి శ్రీనివాస్ ,తుళ్లూరు సీఐ కొంక శ్రీనివాసరావు, వాసు,తుళ్లూరు ట్రాఫిక్ సీఐ కోటేశ్వరరావు,వివిధ సంస్థలు మరియు కాంట్రాక్టర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమస్య మూలాల్లోకి వెళ్లి పరిష్కరిస్తేనే అర్జీదారులు సంతృప్తి చెందుతారు



▸▸ జిల్లా కలెక్టర్
**సి.యం.సాయికాంత్ వర్మ**

**గుంటూరు, జూన్ 15: (మనంప్రతినిధి):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీల సమస్యల మూలాల్లోకి వెళ్లి పరిష్కరిస్తేనే అర్జీదారులు సంతృప్తి చెందుతారని వివిధ శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ సూచించారు. సోమవారం కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ,జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీ కుమారి, గంగరాజు అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా అర్జీల పరిష్కారంలో ప్రజల సంతృప్తి అంతిమ లక్ష్యంగా దరఖాస్తులు పరిష్కరించాలన్నారు.వివిధ రకాల సమస్యల మూలాల్లోకి వెళ్లి పరిశీలించి పరిష్కరిస్తేనే అర్జీదారులు సంతృప్తి వ్యక్తం చేస్తారన్నారు.ఎక్కువ రోజులు పెండింగ్ లో ఉంచకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. పరిష్కారం చూపకుండానే అర్జీలను మూసివేసే అధికారులపై చర్యలు తప్పవన్నారు.దివ్యాంగులు, వయోవృద్ధుల వద్దకు ఎప్పటివలెనే జిల్లా కలెక్టర్ నేరుగా వెళ్లి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కొంతమంది దివ్యాంగులకు జిల్లా కలెక్టర్ వీల్ చైర్ లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి ఎం.హిమ శైలజ,ముఖ్య ప్రణాళిక అధికారి పి.శేష శ్రీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.పద్మావతి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రవీంద్ర బాబు పాల్గొన్నారు.

# ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ వకుల్



**గుంటూరు జూన్ 15( మనం న్యూస్ ప్రతినిధి):** గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (గ్రఎఖఖ్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్,ఇతర జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు, వినతిపత్రాలు స్వీకరించారు. వివిధ సమస్యలపై జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల వినతులను అధికారులు శ్రద్ధగా విని, సంబంధిత పోలీస్ అధికారులకు తక్షణ చర్యలు తీసుకొని సమస్యలను పరిష్కరించాలని ఎస్పీ, ఇతర పోలీస్ అధికారులు ఆదేశించారు. ప్రజలకు న్యాయం జరిగేలా తగిన సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి ,ప్రజల వద్దకు స్వయంగా వెళ్లి వారి ఫిర్యాదులను నేరుగా స్వీకరించి, సమస్యల వివరాలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును సానుభూతితో పరిశీలించి, త్వరితగతిన పరిష్కారం అందించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం, పోలీస్ శాఖపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించడం పి జి ఆర్ ఎస్. కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. గ్రఎఖఖ్ (గ్రఖజూజీఛి ఎటజ్ఛీర్చిఛ్చి ఖఛీట్ఛటట్చుజూ ఖిడట్ఛురఖు) కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా జిల్లా పోలీసు ఉన్నతాధికారుల దష్టికి తీసుకువచ్చే అవకాశం కల్పించబడుతోంది. ఈ కార్యక్రమం ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించబడుతూ, ప్రజల ఫిర్యాదులను పారదర్శకంగా, త్వరితగతిన పరిష్కరించేందుకు వేదికగా నిలుస్తోంది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రతి ఫిర్యాదును వ్యక్తిగతంగా పరిశీలించి, సంబంధిత పోలీస్ స్టేషన్లు మరియు శాఖల అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. మహిళలు, వద్ధులు, దివ్యాంగులు మరియు ఇతర బాధితులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ సమస్యలను తెలియజేయడానికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించబడ్డాయి. ప్రజలకు న్యాయం అందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తోందని,ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారించి తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.ప్రజలు పోలీస్ శాఖపై విశ్వాసంతో తమ సమస్యలను. జి ఆర్ ఎస్ కార్యక్రమం ద్వారా తెలియజేయాలని,అందిన ప్రతి ఫిర్యాదుపై చట్టపరమైన చర్యలు తీసుకొని పరిష్కారానికి కషి చేస్తామని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ ఎస్పీతో పాటు జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) జీ. వి. రమణమూర్తి,మహిళ పోలీస్ స్టేషన్ ఈస్ట్ ఇంచార్జి డిఎస్పీ శ్రీనివాసరెడ్డి, ట్రాఫిక్ వెస్ట్ ఇంచార్జి డీఎస్పీ బెల్లం శ్రీనివాస్, సిసిఎస్ సౌత్ ఇంచార్జి డిఎస్పీ మధు సూదన్ రావు, జి ఆర్ ఎస్ సీఐ బిలాలుద్దీన్ , ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మైనారిటీల అభ్యున్నతికి బీజేపీ కట్టుబడి ఉంది

▸▸ **'ఒక వ్యక్తికి ఒక ఓటు' విధానం కచ్చితంగా అమలు చేయాలి**




**విజయవాడ తూర్పు జూన్ 15 (మనం న్యూస్):** మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ బాజీ పేర్కొన్నారు. విజయవాడలో సోమవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. మతంతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూసే పార్టీ బీజేపీ మాత్రమేనని, ''సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్'' సిద్ధాంతంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. మైనారిటీ మోర్చా ద్వారా ముస్లిం సమాజానికి మరింత చేరువవుతూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రజలు తమ సమస్యలను పార్టీ దృష్టికి తీసుకురావాలని, పరిష్కారానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, విశ్వసనీయత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు వేయకుండా ''ఒక వ్యక్తికి ఒక ఓటు'' విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఓటరు జాబితాల నవీకరణ, చిరునామా మార్పులు, మరణించిన వారి పేర్ల తొలగింపు వంటి అంశాలను ఎన్నికల సంఘం సమర్థంగా నిర్వహించాలని కోరారు. అక్రమ చొరబాట్లు, నకిలీ ఓటర్ల నమోదుపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర మీడియా ఇన్చార్జ్ కిలారి దిలీప్, మైనారిటీ మోర్చా నాయకులు మీరా వలీ తదితరులు పాల్గొన్నారు.

# అతిసారంపై అవగాహన



**గుంటూరు జూన్ 15 (మనం న్యూస్ ప్రతినిధి):** స్టాప్ డయేరియా క్యాంపెయిన్ లో భాగంగా,జిల్లా కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో పి జి..ఆర్.ఎస్ కార్యక్రమం జరిగే సందర్భంలో కలెక్టర్ సీఎం సాయి కాంత్ వర్మ గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఈ కార్యక్రమం జూన్ 1 నుండి జూలై 31 వరకు కొనసాగుతుందని, అతిసారంపై అవగాహన కల్పించి,ఓ ఆర్ ఎస్ ద్రావణం యొక్క ప్రాధాన్యత తెలియజేస్తూ, ఇంటింటి సర్వే ద్వారా ఐదు సంవత్సరాల లోపల పిల్లలందరికీ,అతిసార నివారణలో భాగంగా ఓ ఆర్ ఎస్ మరియు జింక్ మాత్రలను, క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దీనివల్ల ఐదు సంవత్సరముల లోపల పిల్లలలో అతిసార మరణాలను నివారించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే విజయలక్ష్మి,జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శ్రావణ్ బాబు,జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ సుందరాచారి,డి సి హెచ్ ఎస్ డాక్టర్ రంగారావు, డెమో బి శివసామిరెడ్డి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# ప్రజల నుండి అందే అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ జి.సాంబశివరావు

**గుంటూరు నగరపాలక సంస్థ జూన్ 15 (మనం న్యూస్ ప్రతినిధి):** ప్రజల నుండి అందే అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ జి.సాంబశివరావు విభాగాదిపతులకు తెలిపారు. సోమవారం నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశాల మేరకు జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో అదనపు కమిషనర్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ, పిజిఆర్ఎస్ కు అందే ఫిర్యాదుల్లో ఎక్కువగా పారిశుధ్యం, డ్రైనేజీ సమస్యలు, త్రాగునీటి సరఫరా మరియు వీధి దీపాల వంటి మౌలిక సదుపాయాలకు సంబంధించినవే వస్తున్నాయని, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. అర్జీల పరిష్కారంలో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే, ఆ విషయాన్ని దరఖాస్తుదారునికి వివరించి, ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.పిజిఆర్ఎస్ ద్వారా 29 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 9, ఇంజినీరింగ్ విభాగం 6, రెవెన్యూ విభాగం 8, ప్రజారోగ్య విభాగం 1, ఉపాసెల్ విభాగం 2, అకౌంట్స్ విభాగానికి సంబందించి 3 ఫిర్యాదులు అందాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఈఈ సుందర్రామిరెడ్డి, డిసిపి సూరజ్ కుమార్, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.



# ఇద్దరికి కారుణ్య నియామక పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్



**గుంటూరు, జూన్ 15 : (మనం న్యూస్ ప్రతినిధి):** జిల్లాలో ఇద్దరు అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలను జిల్లా కలెక్టర్ సి.ఎం.సాయి కాంత్ వర్మ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. వైద్య,ఆరోగ్య శాఖ,పోలీస్ శాఖలలో జూనియర్ అసిస్టెంట్గా నియమిస్తూ నియామక ఉత్తర్వులను కలెక్టర్ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విధులను అంకితభావంతో, బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఉద్యోగులుగా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వే పూర్తి జాగ్రత్తతో నిర్వహించాలి



**జిల్లా కలెక్టర్ సి యం సాయి కాంత్ వర్మ**

**గుంటూరు, జూన్ 15 : (మనం న్యూస్ ప్రతినిధి):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో కీలకమైన ఇంటింటి సర్వే నేటి నుండి ప్రారంభమైన నేపథ్యంలో బిఎల్వోలు అత్యంత జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ సి యం సాయి కాంత్ వర్మ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కలక్టరేట్లోని వీసీ హాల్ నుండి జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులతో పీజీఆర్ఎస్, జలధార, యోగాంధ్ర ,రెవెన్యూ, విబి జీ రామ్ జీ , స్వర్ణ గ్రామ , స్వర్ణ వార్డు, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్ ప్రక్రియ లో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేలో ప్రతి ఓటర్ కు రెండు ఎన్యుమరేషన్ ఫారాలు ఇస్తారని వాటిని పూర్తిచేసి తిరిగి బి ఎల్ ఓ లకు అందించాల్సి ఉంటుందన్నారు. ఫారాలు తిరిగి అందించని ఓటర్ల పేర్లు ముసాయిదా జాబితాలో ఉండవని ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా రెవిన్యూ పరమైన మ్యూటేషన్,రీ సర్వే సమగ్రంగా నిర్వహించాలన్నారు. అలాగే జలధార పనులను నిర్దేశించిన లక్ష్యం మేరకు పూర్తి చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ లో అర్జీలను ఎస్ఎల్ఏ గడువు మించకుండా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు.యోగాంధ్ర కార్యక్రమం లో ఎక్కువమంది రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా చూడాలన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ ,డి ఆర్ ఓ షేక్ ఖాజావలి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కార్యకర్తకు రూ.15 వేల సాయం



**విజయవాడ తూర్పు జూన్ 15 ( మనం న్యూస్ ):** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల విశ్వాసాన్ని సంపాదించిందని టీడీపీ యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్ అన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గం 6వ డివిజన్ కోకాకోలా స్ట్రీట్లో సోమవారం ఆయన పర్యటించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న టీడీపీ బూత్ కన్వీనర్ పడాల లక్ష్మణను పరామర్శించి, వైద్య ఖర్చుల నిమిత్తం రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం 16వ బూత్లో జరుగుతున్న ఎస్ఐఆర్ ఓటర్ సర్వేను పరిశీలించారు.ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, కార్యకర్తల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడం నాయకుల బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పడాల గంగాధర్తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల గౌరవానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

**ఎమ్మెల్యే టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి**



**గుంటూరు పశ్చిమ జూన్ 15 (మనం న్యూస్ ప్రతినిధి):** రాజకీయాల్లో విభేదాలు సహజమని, ప్రభుత్వ విధానాలను విమర్శించే హక్కు ప్రతి ప్రతిపక్షానికీ ఉందని, అయితే విమర్శల పేరుతో మహిళల వ్యక్తిత్వాన్ని, రూపాన్ని, ఆత్మగౌరవాన్ని కించపరచడం ఏ మాత్రం సమంజసం కాదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి పేర్కొన్నారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పనితీరు పై కాకుండా ఆమెను లక్ష్యంగా చేసుకుని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నానని గళ్ళా మాధవి పేర్కొన్నారు.ఒక దళిత మహిళ ఆత్మవిశ్వాసంతో,హుందాగా, అందంగా కనిపిస్తే వైసీపీ నేతలకు ఎందుకు అసహనం కలుగుతోందని ప్రశ్నించారు.ఇవి కేవలం హోంమంత్రి అనితని మాత్రమే కాదు,తమకు నచ్చిన విధంగా హుందాగా జీవించే ప్రతి మహిళను అవమానించే వ్యాఖ్యలని అన్నారు. రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేక మహిళల రూపురేఖలను లక్ష్యంగా చేసుకోవడం వైసీపీ సంస్కృతికి నిదర్శనమని మండిపడ్డారు .ప్రభుత్వ పనితీరు లేదా హోంమంత్రి విధానాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఆధారాలతో విమర్శించాలని, వ్యక్తిత్వ హననానికి దిగడం రాజకీయ దివాళాకోరుతనమని పేర్కొన్నారు.మహిళలు తమకు నచ్చిన విధంగా తయారవడం వారి వ్యక్తిగత హక్కు అని,దానిని రాజకీయ విమర్శగా మార్చి మహిళలందరినీ అవమానించడం వైసీపీ వక్రబుద్ధికి నిదర్శనమని అన్నారు.మహిళలను కించపరచడం వైసీపీకి కొత్త కాదని,గతంలో కూడా మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నేతలను ఆ పార్టీ సమర్థించిందని, వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు.మహిళలపై సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టిన ఘటనల్లో వైసీపీ నేతల ప్రమేయం ఉన్నా జగన్ స్పందించలేదన్నారు. మహిళా ప్రజాప్రతినిధులపై వ్యక్తిగత దూషణలు జరిగినా నైతిక బాధ్యత తీసుకోలేదని ఆరోపించారు. శాసనసభలో చంద్రబాబు నాయుడు కుటుంబ మహిళలపై జరిగిన వ్యాఖ్యలను రాష్ట్ర ప్రజలంతా ఖండించినా, అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్పందించలేదన్నారు.టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై మాజీ వైసీపీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను న్యాయస్థానం తప్పుబట్టినా వైసీపీ మౌనంగా వ్యవహరించిందని గుర్తుచేశారు. అమరావతి ప్రాంత మహిళలను కించపరిచేలా చేసిన వ్యాఖ్యల విషయంలో కూడా వైసీపీ వైఖరి మహిళా వ్యతిరేకంగానే ఉందన్నారు. ఇప్పుడు హోంమంత్రి అనిత మేకప్ పై వ్యాఖ్యలు చేయడం అదే ధోరణికి కొనసాగింపని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం మహిళల భద్రతకు కట్టుబడి ఉంది.మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు, వేధింపుల విషయంలో చట్టం ఎవరికీ చుట్టం కాదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చిన వెంటనే టీడీపీ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై పార్టీ కఠిన చర్యలు తీసుకుందని గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ కుటుంబ మహిళపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు చేసిన టీడీపీ కార్యకర్తను కూడా వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం మహిళలపై వేధింపుల విషయంలో 'జీరో టాలరెన్స్'విధానాన్ని అమలు చేస్తోందని చెప్పారు. ఏ పార్టీకి చెందిన వారైనా మహిళలను కించపరిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మహిళలపై సోషల్ మీడియా వేధింపులు, మార్ఫింగ్ ఫోటోలు, వ్యక్తిగత దూషణలపై ప్రత్యేక సైబర్ నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళల భద్రత కోసం 'శక్తి యాప్'ను తీసుకొచ్చి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసుల సహాయం అందేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు.అలాగే మహిళా పోలీస్ స్టేషన్ల బలోపేతం,మహిళా భద్రతా విభాగాల ఏర్పాటు,పోక్సో కేసుల వేగవంతమైన విచారణ, వన్ స్టాప్ సెంటర్ల ద్వారా బాధిత మహిళలకు చట్టపరమైన సహాయం,కౌన్సెలింగ్, రక్షణ అందిస్తున్నట్లు వివరించారు. మహిళలు నేరుగా కార్యాలయాలకు రాకుండానే తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు ఏపీ మహిళా కమిషన్ ప్రత్యేక ఆన్లైన్ పోర్టల్ను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. మహిళలను గౌరవించని రాజకీయాలకు ఆంధ్రప్రదేశ్లో స్థానం లేదని, హోంమంత్రి వంగలపూడి అనిత పై చేసిన వ్యాఖ్యలకు గుడివాడ అమర్నాథ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి డిమాండ్ చేశారు. మహిళల ఆత్మగౌరవాన్ని అవమానించే భాషను రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ సహించరని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పగడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

**పామర్రు జూన్ 15( మనం న్యూస్):**ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఇంటింటి కార్యక్రమం మొదలైన నేపథ్యంలో సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పామర్రు నియోజకవర్గ పరిధిలోని తోట్ల వల్లూరు మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ తో కలిసి బూత్ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితా సవరణ ఏ విధంగా చేస్తున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో 89% గతంలో 2002లో సమగ్ర ఓటర్ల జాబితాతో 2025లో ఓటర్ల జాబితా అనుసంధానం చేశారన్నారు. మిగిలిన మ్యాపింగ్ను ప్రతి బూతు స్థాయి అధికారి వారి పరిధిలోని ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి ఎన్యుమరేషన్ పత్రం అందజేసి వివరాలు సేకరించాక తిరిగి తీసుకోవాలన్నారు. వారందరినీ ముసాయిదా ఓటర్ల జాబితాలోకి ఎక్కించాలన్నారు. ఎన్యుమరేషన్ పత్రం ఇచ్చినప్పుడు, తీసుకున్నప్పుడు తప్పనిసరిగా యాప్ లో నమోదు చేయాలన్నారు. ఏ ఒక్క ఓటరు కూడా తప్పిపోరాదని తప్పనిసరిగా జాబితాలో నమోదయ్యేలా కృషి చేయాలన్నారు. ఎవరైనా బిఎల్ఓ లు ఓటరు ఇంటి వద్దకు వెళ్ళినప్పుడు లేకపోతే వారు ఉండే సమయం తెలుసుకొని మరొకసారి వెళ్లి వివరాలు సేకరించాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో తొట్లవల్లూరు తహసిల్దారు కుసుమ కుమారి, పలువురు బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.





# ప్రగతి పథంలో పల్నాడు

## రెండేళ్లలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన స్వర్ణాంధ్ర దిశగా అడుగులు

**నరసరావుపేట, జూన్ 15: (మనం న్యూస్ ప్రతినిధి):** ఒకప్పుడు రాజకీయ ఉద్రిక్తతలు, వర్గ విభేదాలు, అభివృద్ధి అసమానతలకు ప్రతీకగా నిలిచిన పల్నాడు జిల్లా నేడు అభివృద్ధి, సంక్షేమం,మౌలిక సదుపాయాల విస్తరణకు నిదర్శనంగా మారుతోందని అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రెండేళ్ల కాలంలో జిల్లాలో అమలైన సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల కల్పన, వ్యవసాయ ప్రోత్సాహం, విద్యా రంగ బలోపేతం, పరిశ్రమల విస్తరణ, పర్యాటకాభివృద్ధి వంటి చర్యలు జిల్లా ముఖచిత్రాన్ని మార్చే దిశగా సాగుతున్నాయి.సంక్షేమం - అభివృద్ధి - సుపరిపాలన అనే మూడు ప్రధాన స్తంభాలపై ప్రభుత్వం జిల్లాలో సమగ్ర అభివృద్ధికి శ్రీకారం చుట్టింది. సత్తెనపల్లి నుంచి గురజాల వరకు, నరసరావుపేట నుంచి వినుకొండ వరకు ప్రతి నియోజకవర్గంలోనూ మార్పు కనిపిస్తోందని జిల్లా యంత్రాంగం పేర్కొంటోంది.

### సంక్షేమ పథకాలతో సామాన్యుడికి భరోసా

రెండేళ్ల కాలంలో జిల్లాలో అమలైన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లో విశేష ఆదరణ పొందాయి.విద్యార్థుల తల్లులకు ఆర్థిక అండగా నిలిచిన తల్లికి వందనం పథకం ద్వారా లక్షలాది కుటుంబాలకు ప్రత్యక్ష లబ్ధి చేకూరింది. మహిళల సాధికారతకు చిహ్నంగా నిలిచిన స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ద్వారా మహిళలపై ప్రయాణ భారం గణనీయంగా తగ్గింది. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం,దీపం-2 పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు భోజన సదుపాయం,అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు పెట్టుబడి సాయం వంటి కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు దోహదపడ్డాయి.సామాజిక భద్రతకు ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు లక్షలాది వృద్ధులు, వితంతువులు,దివ్యాంగులకు ఆధారంగా నిలిచాయి. ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం,గీత కార్మికులకు మద్యం దుకాణాల కేటాయింపు, మైనార్టీ మత పెద్దలకు గౌరవ వేతనాలు, చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ వంటి చర్యలు వృత్తి ఆధారిత వర్గాల అభ్యున్నతికి తోడ్పడ్డాయి.

### పేదరిక నిర్మూలనకు పీ-4

పేదరిక నిర్మూలన ప్రణాళిక (ృ4) ద్వారా అత్యంత వెనుకబడిన కుటుంబాలను గుర్తించి ప్రత్యేకంగా ఆదుకునే కార్యక్రమాలు చేపట్టారు. బంగారు కుటుంబాల గుర్తింపు, మార్గదర్శకుల నియామకం, ఆర్థిక సహాయం వంటి చర్యల ద్వారా సమాజంలోని అట్టడుగు వర్గాలను అభివృద్ధి ప్రవాహంలోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

### రహదారుల విస్తరణతో రవాణాకు ఊతం


అభివృద్ధికి మౌలిక సదుపాయాలే పునాది అనే భావనతో ప్రభుత్వం రహదారి నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లాలోని అనేక మండలాల మీదుగా జాతీయ రహదారుల అభివృద్ధి చేపట్టగా గ్రామీణ ప్రాంతాల్లో పక్కా రోడ్ల నిర్మాణం వేగవంతమైంది.గుంతలు లేని రహదారుల లక్ష్యంతో చేపట్టిన మరమ్మతు పనులు ప్రజల ప్రయాణాన్ని సౌకర్యవంతం చేశాయి.పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. పంచాయతీరాజ్ వ్యవస్థకు బలోపేతం,గ్రామ పంచాయతీలకు నేరుగా నిధుల కేటాయింపు ద్వారా గ్రామాభివృద్ధికి ఊతమిచ్చారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో తాగునీరు, పారిశుధ్యం, అంతర్గత రహదారులు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి జరిగింది.గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం, ఉపాధి హామీ పనులు, చెరువుల పూడికతీత, కాలువల శుద్ధి వంటి కార్యక్రమాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చాయి.వ్యవసాయ రంగానికి పునరుజ్జీవం.వ్యవసాయం ఆధారిత జిల్లాగా పేరొందిన పల్నాడులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు పెట్టుబడి సాయం అందించడంతో పాటు సాగునీటి వసతుల పునరుద్ధరణకు నిధులు వెచ్చించింది.సూక్ష్మ సేద్యం, బిందు సేద్యం పరికరాల పంపిణీ ద్వారా నీటి పొదుపు సాగుకు ప్రోత్సాహం లభించింది. ఉద్యానవన పథకాలు రైతులకు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను అందిస్తున్నాయి. సహజ సిద్ధ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రసాయన వ్యయాలు తగ్గించి,సేంద్రీయ సాగు ద్వారా అధిక లాభాలు పొందేలా అవగాహన కల్పిస్తున్నారు.సాగునీటి ప్రాజెక్టుల పునరుద్ధరణ.కాలువల మరమ్మతులు, సాగునీటి మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా లక్షలాది రైతులకు ప్రయోజనం చేకూరింది.సాగునీటి ప్రాజెక్టుల పునరుద్ధరణతో వ్యవసాయ ఉత్పత్తి పెరగడమే కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు వచ్చింది.పేదల సొంతింటి కల సాకారం గృహ నిర్మాణ పథకాల ద్వారా వేలాది నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేరుతోంది. ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులు వెచ్చించి ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గృహ నిర్మాణం స్థానిక ఉపాధి అవకాశాలను కూడా పెంచింది.పరిశ్రమల అభివృద్ధికి కొత్త దిశవ్యవసాయ జిల్లా అనే గుర్తింపుతో పాటు పారిశ్రామిక అభివృద్ధి కేంద్రంగా పల్నాడును తీర్చిదిద్దే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ఄఐఐఇ ఆధ్వర్యంలో పారిశ్రామిక మౌలిక వసతుల కల్పన, ఎమ్మెస్ ఎం ఇ పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం, కొత్త పెట్టుబడుల ఆకర్షణ వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. భారత పరిశ్రమల సమాఖ్య (ఇఐఐ) భాగస్వామ్యంతో పెట్టుబడిదారులతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అడుగులు పడుతున్నాయి.పర్యాటక రంగంలో అపార అవకాశాలు చారిత్రక, ఆధ్యాత్మిక సంపదకు నిలయమైన పల్నాడులో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసింది. కొండవీడు కోట, గుత్తికొండ బిలం,నాగార్జునకొండ, కోటప్పకొండ వంటి ప్రాంతాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా స్థానిక వ్యాపారాలు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.విద్యారంగంలో నూతన సంస్కరణలు.విద్యా రంగ బలోపేతానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చింది. మెగా డీఎస్సీ ద్వారా కొత్త ఉపాధ్యాయుల నియామకం జరిగింది. విద్యార్థులకు ఉచిత విద్యా కిట్లు పంపిణీ చేయడంతో పాటు మధ్యాహ్న భోజన పథకం ద్వారా పోషకాహారం అందిస్తున్నారు.ఫౌండేషన్ లెర్నింగ్ అండ్ న్యూమరసీ కార్యక్రమం ద్వారా ప్రాథమిక విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే ప్రయత్నం జరుగుతోంది. విద్యార్థుల్లో చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలను పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించారు.

### హరిత ఇంధనం - స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం

ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం ద్వారా జిల్లాలో వేలాది ఇళ్లకు సౌర విద్యుత్ వ్యవస్థలు ఏర్పాటు చేశారు. పునరుత్పాదక ఇంధన వినియోగం పెంపుతో పాటు విద్యుత్ ఖర్చు తగ్గించడమే దీని లక్ష్యం.స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కింద ఇంటింటి చెత్త సేకరణ, ఘన వ్యర్థాల నిర్వహణ,పట్టణ పరిశుభ్రత కార్యక్రమాలు విజయవంతంగా అవ ుతున్నాయి.ఆరోగ్యరంగంలో వినూత్న కార్యక్రమాలుస్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని వంటి కార్యక్రమాల ద్వారా గ్రామస్థాయిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించే ప్రణాళిక రూపొందించారు. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడం, వ్యాధులను ముందుగానే గుర్తించడం ఈ కార్యక్రమం లక్ష్యం.దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజా ఫిర్యాదు వేదికలను ఏర్పాటు చేయడం ద్వారా సుపరిపాలనకు కొత్త అర్థం తీసుకొచ్చారు. 9 శాతం జీడీపీ వృద్ధితో ముందంజ.జిల్లా స్థూల ఉత్పత్తి 9 శాతం వృద్ధి నమోదు చేయడం పల్నాడు ఆర్థిక ప్రగతికి నిదర్శనంగా నిలుస్తోంది. వ్యవసాయం,పరిశ్రమలు, సేవారంగాల సమన్వయంతో జిల్లాను ఆర్థికంగా మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

### అభివృద్ధి చెందిన పల్నాడు

వ్యవసాయం,పరిశ్రమలు, సేవారంగాలను సమన్వయం చేస్తూ సమగ్ర అభివృద్ధి సాధించడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది.సంక్షేమ కార్యక్రమాలతో పాటు మౌలిక వసతులు,ఉపాధి అవకాశాలు, విద్య, ఆరోగ్య రంగాలపై సమాన దృష్టి సారించడం వల్ల పల్నాడు జిల్లా అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు వేస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.రెండేళ్ల కాలంలో అమలైన కార్యక్రమాల ప్రభావం రానున్న రోజుల్లో మరింత స్పష్టంగా కనిపించనుంది. ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలే అభివృద్ధికి అసలైన కొలమానమైతే,ఆ దిశగా పల్నాడు జిల్లా ముందుకు సాగుతున్నదనే సంకేతాలు పల్నాడు జిల్లా యంత్రాంగం ఇచ్చిన ప్రగతి నివేదికలో స్పష్టంగా కనిపిస్తున్నాయి.



# నలుగురు ఆర్ఎస్ఐలకు పదోన్నతులు



▸▸ సీపీని కలిసిన అధికారులు

**విజయవాడ సెంట్రల్ జూన్ 15 ( మనం న్యూస్):** ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న నలుగురు అసిస్టెంట్ రిజర్వ్ సబ్ఇన్స్పెక్టర్లకు పదోన్నతులు కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసు సిబ్బందికి అందించిన పదోన్నతుల్లో భాగంగా, సర్వీస్ ప్రాతిపదికన అర్హతను బట్టి వారిని రిజర్వ్ సబ్ఇన్స్పెక్టర్లుగా పదోన్నతి కల్పించి బదిలీ చేసినట్లు అధికారులు తెలిపారు.పదోన్నతి పొందిన కె.శేషాద్రి, అబ్దుల్ కరిముల్లా, వి.శ్రీనివాసరావు, వి.అనిల్కుమార్లు సోమవారం ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబును వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ వారికి శుభాకాంక్షలు తెలియజేసి, విధుల నిర్వహణలో మరింత నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ ప్రేమ్కుమార్, ఆర్ఐ శ్రీకాంత్ నాయక్తో పాటు నూతన రిజర్వ్ సబ్ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 78 ఫిర్యాదులు



**విజయవాడ, సెంట్రల్ జూన్ 15(మనం న్యూస్):** ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 78 ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు ఆదేశాల మేరకు ఏడీసీపీ ఎం. రాజారావు కార్యక్రమాన్ని నిర్వహించి బాధితుల నుంచి నేరుగా వినతులు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు.ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అందిన ఫిర్యాదుల్లో భూ, ఆస్తి వివాదాలు మరియు నగదు లావాదేవీలకు సంబంధించినవి 39 ఉండగా, మహిళలకు సంబంధించిన కేసులు 11, కుటుంబ కలహాలు 5, దొంగతనాలు 4, వివిధ మోసాలు 3, కొట్లాటలు 2, ఇతర సమస్యలు 14 ఉన్నాయి. ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులకు సూచనలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదుల పరిష్కారానికి సహకరించారు.

# ఫేస్‌బుక్ పోస్టులతో ప్రజల తీర్పు మారదు

## రూ.120 కోట్ల రుణాలపై సమాధానం చెప్పాలి: గురునాథం

**విజయవాడ తూర్పు, జూన్ 15 (మనం న్యూస్ )** మాజీ ఎంపీ కేశినేని నానీ సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు చేయడం మానుకుని ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని టీడీపీ సీనియర్ నాయకుడు మాదిగాని గురునాథం డిమాండ్ చేశారు. విజయవాడలోని ఎన్టీఆర్ భవన్లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజలు స్పష్టంగా తిరస్కరించిన తర్వాత కూడా ఆత్మపరిశీలన చేసుకోకుండా ఫేస్బుక్ పోస్టులు, సోషల్ మీడియా వ్యాఖ్యలతో రాజకీయాలు చేయడం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేనన్నారు. ప్రస్తుతం ప్రజల్లో చర్చనీయాంశంగా మారిన రూ.120 కోట్ల బ్యాంకు రుణాల వ్యవహారంపై నానీ స్పష్టత ఇవ్వాలని కోరారు. రుణాలు తీసుకున్నారా, తీసుకుని ఉంటే ఎందుకు చెల్లించలేదో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు.ప్రజలకు అందుబాటులో లేకపోవడం, కార్యకర్తలను నిర్లక్ష్యం చేయడం, అహంకార ధోరణి కారణంగానే ప్రజలు రాజకీయంగా తిరస్కరించారని వ్యాఖ్యానించారు. ప్రస్తుత ఎంపీ కేశినేని చిన్ని ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని చెప్పారు.అమరావతి పునర్నిర్మాణం, విజయవాడ అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుంటే ప్రతి అంశాన్ని విమర్శించడం వెనుక రాజకీయ అసూయ తప్ప మరొకటి కనిపించడం లేదన్నారు. పార్టీ అండతో రాజకీయంగా ఎదిగి ఇప్పుడు అదే పార్టీని విమర్శించడం కృతఘ్నత కాదా అని ప్రశ్నించారు.ఈ సమావేశంలో టీడీపీ నాయకులు వల్లభనేని నరసింహ చౌదరి, డాక్టర్ సంకే విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు పుష్కలంగా యూరియా ఉంది



▸▸ ఆందోళన వద్దు

▸▸ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**పామర్రు జూన్ 15( మనం న్యూస్):** రైతులకు అవసరమైనంత యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎవరు ఆందోళన చెందవద్దని, కేంద్ర ప్రభుత్వం రూపొందించిన యాప్ ద్వారా అందరికీ యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వెల్లడించారు. సోమవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ పామర్రు నియోజకవర్గ పరిధిలోని తోట్లవల్లూరు మండలంలో పర్యటించి రైతు సేవా కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ కొత్తగా రైతులకు ఎఫ్ ఎఫ్ ఎస్ రైతు యాప్ ద్వారా ఎరువుల వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతుల రికార్డులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ రైతులకు యూరియా బస్తాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు సరిపడినంత యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో కృష్ణాజిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకుని ఎఫ్ ఎఫ్ ఎస్ రైతు యాప్ ద్వారా ఎరువులు పంపిణీ చేయాలని సూచించిందన్నారు. ఆ సూచనల మేరకు ఏపీ ఎఫ్ ఆర్ పోర్టల్లో పేర్లు నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.రైతులందరూ ఈ యాప్ కు అలవాటు పడాలని అందుకు కొంత సమయం పడుతుందని అంతవరకు రైతులందరూ కొంత ఓపిక పట్టాలని, ఎవరికి ఇబ్బంది లేకుండా యూరియా సరఫరా చేస్తామన్నారు. ఈ సీజన్ తో పాటు వచ్చే సీజన్ కు కూడా యూరియాను ఇప్పుడే కొనుగోలు చేయడానికి వీలు లేదని స్పష్టం చేశారు. యూరియా దొరుకుతుందో లేదో అనే భయాందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. రైతు తనకు ఎన్ని సర్వే నంబర్లలో పొలం ఉంటే అన్ని సర్వే నంబర్లకు మొత్తంగా కలుపుకొని ఏపీఎఫ్ ఆర్ పోర్టల్ లో నమోదు చేయించుకోవాలన్నారు.కొంతమంది రైతులు లంక భూములు, దేవాలయ భూములు ఏళ్ల తరబడి సాగు చేస్తున్నామని వారికి సంబంధించి యజమాని ఓటిపి పంపించడానికి సమస్య ఉందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ అప్పుడు జమీందారులు రాజా గారు అధీనంలో ఉన్నందున ఆ జాబితాకు సంబంధించి వెసులుబాటు కొరకు ఢిల్లీకి వివరాలు పంపించామని అవి రాగానే అందరి సమస్య తీరుతుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. రైతులు యూరియా అధికంగా వాడితే భూసారం తగ్గిపోతుందని హెచ్చరించారు. భూసారం తగ్గితే పంటలు దెబ్బతింటాయన్నారు. రైతులందరూ యూరియా వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించాలన్నారు ఈ సందర్భంగా కొంతమంది రైతులు లంక భూములు, దేవాలయ భూములు ఏళ్ల తరబడి సాగు చేస్తున్నామని వారికి సంబంధించి యజమాని ఓటిపి పంపించడానికి సమస్య ఉందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ అప్పుడు జమీందారులు రాజా గారు అధీనంలో ఉన్నందున ఆ జాబితాకు సంబంధించి వెసులుబాటు కొరకు ఢిల్లీకి వివరాలు పంపించామని అవి రాగానే అందరి సమస్య తీరుతుందని కలెక్టర్ హామీ ఇచ్చారుమరికొందరు రైతులు తాము పసుపు,కంద, చెరకు, అరటి తోటలు సాగు చేయడానికి కాంప్లెక్స్ ఎరువులు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు.కేంద్ర ప్రభుత్వం శాస్త్రవేత్తల సూచన మేరకు ఎకరాకు ఎంత మేరకు ఏ ఏ ఎరువులు ఇవ్వాలని సిఫారసు చేసిందన్నారు.ఆ ప్రకారం అర్హత మేరకు రైతులకు ఏమేమి ఎరువులు ఇవ్వాలో అవి తప్పకుండా పంపిణీ చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు.కొందరు రైతులు నానో ఎరువులకు యూరియాకు లంకె పెడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ నానో ఎరువులకు, యూరియాకు ఎలాంటి సంబంధం లేదని రెండింటికి లంకె పెట్టరాదని కలెక్టర్ యూరియా కంపెనీ ప్రతినిధులకు సూచించారు.తదనంతరం జిల్లా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయంలో వ్యవసాయ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా యూరియా తదితర ఎరువుల పంపిణీకి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జ్యోతి మణి, మార్క్ఫెడ్ డిఎం మురళీ కిషోర్, తోట్లవల్లూరు తహసిల్దారు కుసుమకుమారి, మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి, ఏఎఓ బెన్నీ ఎమన్యుల్ తదితర అధికారులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ప్రైవేటీకరణ యత్నాలు విరమించుకోవాలి

## లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం: పూనూరు గౌతమ్‌రెడ్డి

**విజయవాడ, సెంట్రల్ జూన్ 15 ( మనం న్యూస్ ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ)ని ప్రైవేటుపరం చేసే విధానాలను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పూనూరు గౌతమ్రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం విజయవాడ బస్టాండ్ వద్ద ట్రేడ్ యూనియన్ నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ చైర్మన్, ఎండీకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గౌతమ్రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆర్టీసీని క్రమంగా నిర్వీర్యం చేసి ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఉద్యోగులకు భరోసా కల్పించగా, ప్రస్తుతం ప్రైవేటీకరణకు ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు.2015-16లో ఆర్టీసీలో 59,300 మంది ఉద్యోగులు ఉండగా ప్రస్తుతం ఆ సంఖ్య 43 వేలకే పరిమితమైందని, గతంలో 12,500 బస్సులు నడిస్తే ప్రస్తుతం 10,700 మాత్రమే నడుస్తున్నాయని తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే 2027 నాటికి బస్సుల సంఖ్య 8,100కు పడిపోయే ప్రమాదం ఉందన్నారు.జగన్ ప్రభుత్వ హయాంలో రూ.700 కోట్లతో 1,100 కొత్త బస్సుల కొనుగోలుకు చర్యలు చేపట్టారని, ఇప్పుడు ఆ క్రెడిట్ను కూటమి ప్రభుత్వం తమదిగా చెప్పుకుంటోందని విమర్శించారు. విద్యాధరపురం డిపో వంటి లాభదాయక కేంద్రాలను ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.మహిళల ఉచిత ప్రయాణాల కోసం ప్రభుత్వం ప్రతి నెలా ఆర్టీసీకి రూ.250 కోట్లు చెల్లించాల్సి ఉండగా రూ.150-160 కోట్లకే పరిమితం చేస్తూ భారీ బకాయిలు పెడుతోందన్నారు. ఉద్యోగుల నియామకాలు చేపట్టకపోవడం, బస్సుల సంఖ్య తగ్గించడం ద్వారా ఆర్టీసీని బలహీనపరుస్తున్నారని విమర్శించారు.ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయాలను వెనక్కి తీసుకోకపోతే ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉధృత ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ప్రజల సౌకర్యార్థం 3,000 కొత్త బస్సులను కొనుగోలు చేయాలని, 99 ఏళ్ల లీజు ప్రతిపాదనలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.



# సర్కు సహకరించాలి: గద్దె రామమోహన్



**ఓటరు జాబితా సవరణ సాధారణ ప్రక్రియేనని వెల్లడి**

**విజయవాడ, తూర్పు జూన్ 15( మనం న్యూస్)**: రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ (సర్) కార్యక్రమానికి ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. పటమట అశోక్నగర్లోని తన నివాసం సమీపంలో సోమవారం సర్ కార్యక్రమాన్ని ప్రారంభించి, ఓటరు జాబితాలో తన పేరును పరిశీలించారు. ఈ సందర్భంగా టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ కూడా పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. మరణించినవారు, ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన వారి పేర్లు ఇప్పటికీ జాబితాలో ఉన్నాయని, వాటిని తొలగించేందుకు ఈ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ఓటరు జాబితా సక్రమంగా లేకపోవడం వల్లే పోలింగ్ శాతం తగ్గుతోందని, జాబితాను పూర్తిగా నవీకరిస్తే పోలింగ్ శాతం పెరుగుతుందని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఓటరు జాబితా సవరణ అనేది సాధారణ ప్రక్రియేనని, ఇంటింటికీ వచ్చే బీఎల్వోలకు అవసరమైన వివరాలు అందించాలని కోరారు. గద్దె అనురాధ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉందని, సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అందరి బాధ్యత అని అన్నారు. కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపునకు ప్రజలు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో బీఎల్వోలు పవన్కుమార్, అబ్దుల్ కమీర్తో పాటు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# పారా స్విమ్మర్లకు రవి నాయుడు అభినందనలు



**జాతీయ పోటీల్లో 29 పతకాలు సాధించిన ఏపీ క్రీడాకారులు**

**విజయవాడ, తూర్పు జూన్ 15( మనం న్యూస్)**: బెంగళూరులో ఇటీవల నిర్వహించిన 26వ జూనియర్, సబ్ జూనియర్ నేషనల్ పారా స్విమ్మింగ్ ఛాంపియన్షిప్లో విశేష ప్రతిభ కనబరిచిన ఆంధ్రప్రదేశ్ పారా స్విమ్మర్లను శాప్ చైర్మన్ రవి నాయుడు అభినందించారు.ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు జరిగిన పోటీల్లో రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు 15 స్వర్ణ, 8 రజత, 6 కాంస్య పతకాలతో మొత్తం 29 పతకాలు సాధించి రాష్ట్రానికి గుర్తింపు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సోమవారం పారా స్విమ్మర్లు రవి నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి తమ విజయాలను వివరించారు. క్రీడాకారులను అభినందించిన రవి నాయుడు, జాతీయ స్థాయిలో రాష్ట్రానికి కీర్తి తీసుకురావడం గర్వకారణమన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలోనూ రాణించి రాష్ట్రానికి, దేశానికి మరిన్ని విజయాలు అందించాలని ఆకాంక్షించారు. పారా క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించేందుకు శాప్ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం క్రీడాకారులను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పారా అసోసియేషన్ సభ్యులు రామస్వామి, కోచ్లు, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ మరియు సామినేని ఉదయభాను లపై వైసీపీ నేత వ్యాఖ్యలను ఖండించిన కృష్ణ దేవరాయ సమితి నేతలు



**జగ్గయ్యపేట జూన్ 15 మనం న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత ఇంటూరి రాజగోపాల్ చిన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పైన సామినేని ఉదయభాను లపై చేసిన వ్యాఖ్యలను కృష్ణదేవరాయ సేవా సమితి తీవ్రంగా ఖండించారు. సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో వైసిపి పార్టీ వారు 12వ తేదీన నిర్వహించిన వెన్నుపోటు సభలో వైసిపి పార్టీ నాయకుడు ఇంటూరు రాజగోపాల్ చిన్న మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై అభ్యంతర కర వ్యాఖ్యలతో సంబోధిస్తూ మాట్లాడిన అనుచిత మాటలను అలాగే రాజకీయ ఎదుగుదలకు తోడ్పడిన గురువు దేవుడు వంటి సామినేని ఉదయభాను గురించి కూడా అనుచిత వ్యాఖ్యలు మాట్లాడినందుకు నిరసనగా శ్రీకృష్ణదేవరాయ సేవా సమితి కాపు సభ్యులు తీవ్రంగా ఖండించారు.కాపు జాతి నాయకులైన మన ముద్దుబిడ్డ సామినేని ఉదయభాను కి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి సంఘీభావంగా ఇంటూరి రాజగోపాల్ యొక్క అనుచత వ్యాఖ్యల పై తీవ్రంగా స్పందించారు. ఈ సమావేశంలో ఇంటూరు రాజగోపాల్ చర్యలను ఖండిస్తూ శ్రీకృష్ణదేవరాయ సేవా సమితి ప్రెసిడెంట్ కామిశెట్టి అమర్నాథ్, జనరల్ సెక్రటరీ గుంట క లక్ష్మీనారాయణ, గౌరవ ఆధ్యక్షులు గోగిశెట్టి వెంకట మహేశ్వరావు, భారత కాపు సేన అధ్యక్షులు కాలా వా వెంకటేశ్వర రావు ( కన్నా )ఇంకా జగ్గయ్యపేట రెండో వార్డు కౌన్సిలర్ కోలగాని రాము, భారత కాపుసేన మహిళా కార్యదర్శి రావూరి గిరిజా రమణి, శ్రీకృష్ణదేవరాయ సేవా సమితి మహిళా కార్యదర్శిలు గుంటక సునీత, మేడపరెడ్డి కృష్ణా నాయుడు, తదితరులు ఇంటూ రీ రాజగోపాల్ యొక్క అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మరోసారి కాపులు జోలికి రావద్దంటూ హెచ్చరిం చారు.

# పోలీసు సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం



**62 మందికి ఆరోగ్య, కంటి పరీక్షలు**

**విజయవాడ, సెంట్రల్ జూన్ 15( మనం న్యూస్)**: పోలీసు సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు ఆదేశాల మేరకు కమాండ్ కంట్రోల్ సెంటర్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.అడ్మిన్ డీసీపీ కె.జి.వి. సరిత సూచనలతో పోలీస్ కంట్రోల్ రూం, కమాండ్ కంట్రోల్ సెంటర్ ఇన్స్పెక్టర్ పి. కనకరావు ఆధ్వర్యంలో ప్రముఖ మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ వైద్య బృందం శిబిరాన్ని నిర్వహించింది. ఇందులో పోలీస్ కంట్రోల్ రూం, కమాండ్ కంట్రోల్ సెంటర్లలో విధులు నిర్వహిస్తున్న 62 మంది సిబ్బందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. శిబిరంలో కంటి పరీక్షలతో పాటు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు అందించారు. విధి నిర్వహణలో ఆరోగ్యంగా ఉండటం ఎంతో ముఖ్యమని, ఆరోగ్యవంతమైన పోలీసు సిబ్బంది ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించగలరని వైద్యులు సూచించారు. తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన పోలీస్ కమిషనర్కు, వైద్య సేవలు అందించిన మాక్సివిజన్ ఆస్పత్రి యాజమాన్యానికి సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# ఉత్సాహంగా యోగాంధ్ర పోటీలు



**ఈ నెల 16వ తేదీ వరకు జిల్లాస్థాయిలో నిర్వహణ**

**జిల్లా ఆయుష్ అధికారి డా. వై.రత్నప్రియదర్శిని**

**విజయవాడ,జూన్, 15,(మనం న్యూస్).**: యోగాంధ్ర-2026లో భాగంగా యోగా పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయని.. ఇప్పటికే ప్రారంభమైన జిల్లాస్థాయి పోటీలు ఈ నెల 16వ తేదీ వరకు జరుగుతాయని జిల్లా ఆయుష్ అధికారి డా. వై.రత్నప్రియదర్శిని తెలిపారు. విజయవాడ అర్బన్ పరిధిలోని ఐవీ పేలస్లో సోమవారం జిల్లాస్థాయి యోగా పోటీలు జరిగాయని.. యోగా అండ్ యూత్ - బిల్డింగ్ ఎ హెల్దీ ఫ్యూచర్ థీమ్తో ఈ పోటీలు జరుగుతున్నాయని.. వ్యక్తిగత కేటగిరీలో ఆసనాల ప్రదర్శన, ప్రాణాయామం ప్రదర్శనలు, గ్రూపు కేటగిరీలో సింక్రనైజ్డ్ గ్రూపుయోగా ఉన్నాయన్నారు. యోగా సాంగ్, యోగా క్విజ్, యోగా స్లోగన్, జరుగుతున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో విజేతలు ఈ నెల 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు యోగాంధ్ర -ఆంధ్రాస్ గ్లోబల్ యోగా షోకేజ్ థీమ్తో రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు. గ్రామ, మండల స్థాయిలో జరిగిన పోటీల్లో విజేతలైన 30 మంది సోమవారం నాటి పోటీల్లో పాల్గొన్నారని వివరించారు. వ్యక్తిగత కేటగిరీ, గ్రూపు కేటగిరీలో పోటీలు యోగా ఎస్సే పోటీలను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ (10-18 ఏళ్లు), యంగ్ (19-35 ఏళ్లు), సీనియర్ గ్రూప్ (35 ఏళ్లు, ఆపైన) విభాగాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతోందన్నారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ వారి దిశానిర్దేశంతో సమన్వయ శాఖల అధికారులతో కలిసి పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషిచేస్తున్నట్లు ఆయుష్ అధికారి ప్రియదర్శిని తెలిపారు.



# పోలీసు సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం

**విజయవాడ, సెంట్రల్ జూన్ 15( మనం న్యూస్)**: పోలీసు సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు ఆదేశాల మేరకు కమాండ్ కంట్రోల్ సెంటర్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.అడ్మిన్ డీసీపీ కె.జి.వి. సరిత సూచనలతో పోలీస్ కంట్రోల్ రూం, కమాండ్ కంట్రోల్ సెంటర్ ఇన్స్పెక్టర్ పి. కనకరావు ఆధ్వర్యంలో ప్రముఖ మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ వైద్య బృందం శిబిరాన్ని నిర్వహించింది. ఇందులో పోలీస్ కంట్రోల్ రూం, కమాండ్ కంట్రోల్ సెంటర్లలో విధులు నిర్వహిస్తున్న 62 మంది సిబ్బందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు.. ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించగలరని వైద్యులు సూచించారు.తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన పోలీస్ కమిషనర్కు, వైద్య సేవలు అందించిన మాక్సివిజన్ ఆస్పత్రి యాజమాన్యానికి సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## వర్షపు నీటి నిల్వలకు శాశ్వత పరిష్కార దిశగా చర్యలు

**▸▸ అవుట్‌ఫాల్ డ్రైన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి**

**▸▸ వియంసి కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు**

**విజయవాడ, జూన్,15,(మనం న్యూస్):** వర్షపునీటి నిల్వలు లేకుండా చేయడమే లక్ష్యంగా,అవుట్ ఫాల్ డ్రైన్లు నిర్మాణాలు వేగవంతం చేయాలని వియంసి కమిషనర్ ధ్యానచంద్ర హెచ్.ఎం పేర్కొన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం నగరంలోని కృష్ణవేణి స్కూల్ రోడ్డులో నిర్మాణంలో ఉన్న అవుట్ఫాల్ డ్రైన్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పటమట నిర్మలా కాన్వెంట్ పరిసర ప్రాంతాల్లో తరచూ ఏర్పడుతున్న వర్షపు నీటి నిల్వలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు చేపట్టిన ఈ డ్రైన్ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. ప్రజలకు వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా నిర్మాణ పనులను అత్యంత వేగంగా పూర్తి చేసి డ్రైన్ను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. మరోవైపు నగరంలో డీజిల్టింగ్ ప్రక్రియ నిరంతరాయంగా జరుగుతుండాలని, చిన్న డ్రైన్ నుంచి అవుట్ఫాల్ట్ డ్రైన్ వరకు ఎటువంటి వ్యర్థాలు, సిల్ట్ లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నీటి ప్రవాహంలో ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.



## ఇంద్రకీలాద్రిపై మూడంచెల భద్రతా తనిఖీలు



**▸▸ భక్తుల రద్దీ దృష్ట్యా కొత్త విధానానికి శ్రీకారం**

**▸▸ సెల్ఫోన్ నిరోధక వ్యవస్థ, లగేజ్ స్కానర్ ఏర్పాటుపై పరిశీలన**

విజయవాడ ఇంద్రకీలాద్రి, జూన్ 15 (మనం న్యూస్): ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో భద్రతను మరింత పటిష్టం చేసేందుకు 'మూడంచెల భద్రతా తనిఖీ' విధానాన్ని అమలు చేయనున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ తెలిపారు. ఈ మేరకు సోమవారం దేవస్థాన కార్యాలయంలో నగర పోలీసు అధికారులు, వైదిక సిబ్బంది, ఆలయ అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఈవో మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డివోటీ ఫ్రెండ్లీ విధానంలోనే మూడు దశల్లో భద్రతా తనిఖీలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఇటీవల అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరగడంతో పాటు ఆర్జిత సేవల్లో పాల్గొనే వారి సంఖ్య కూడా అధికమైందన్నారు. రద్దీ సమయాల్లో ఎలాంటి గందరగోళం తలెత్తకుండా ప్రతి భక్తుడిని మూడు వేర్వేరు పాయింట్ల వద్ద తనిఖీ చేసిన తర్వాతే ఆలయ ప్రాంగణంలోకి అనుమతిస్తామని వివరించారు.దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులు తనిఖీ కేంద్రాల వద్ద టిక్కెట్లు చూపించాల్సి ఉంటుందని, సర్వదర్శనం భక్తులకు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరాయంగా దర్శనం కల్పించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఆలయ ప్రాంగణంలో సెల్ఫోన్ల వినియోగం వల్ల భద్రతా సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో 'సెల్ఫోన్ నిరోధక వ్యవస్థ'ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. భక్తులకు అవగాహన కల్పించడంతో పాటు సెల్ఫోన్లు డిపాజిట్ చేసుకునేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే లగేజ్తో ఆలయంలోకి ప్రవేశించకుండా చర్యలు తీసుకుంటూ, లగేజ్ స్కానర్ ఏర్పాటు అవకాశాలను పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు.సమావేశం అనంతరం ఈవో శీనా నాయక్, పోలీసు అధికారులు జి. రామకృష్ణ, దుర్గారావు, వన్టౌన్ సీఐ గుణరామ్, దేవస్థానం వైదిక సిబ్బందితో కలిసి కొండపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు. క్యూ లైన్లు, ప్రవేశ ద్వారాల వద్ద భద్రతా డ్యూటీ పాయింట్లను పరిశీలించి అవసరమైన మార్పులు చేయాలని సెక్యూరిటీ విభాగాన్ని ఆదేశించారు. ప్రోటోకాల్ విధానాన్ని మరింత పటిష్టం చేస్తూనే సామాన్య భక్తుల దర్శనానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చూడటమే నూతన భద్రతా వ్యవస్థ లక్ష్యమని ఈవో స్పష్టం చేశారు. ప్రోటోకాల్ నిర్వహణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

## అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు తప్పనిసరిగా అమలు చేయాలి



**▸▸ లేకపోతే ట్రేడ్ లైసెన్స్ రద్దు**

**విజయవాడ, జూన్, 15,(మనం న్యూస్):** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ ఆర్ యఫ్ ఓ సి. హెచ్ రత్నబాబు , సిబ్బందితో కలిసి సోమవారం సాయంత్రం ఎంజీ రోడ్డులోని మినర్వా గ్రాండ్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సందర్భంగా మినర్వా గ్రాండ్లోని రెండు బ్లాకులను పరిశీలించగా, ఒక బ్లాక్లో అగ్నిమాపక భద్రతా పరికరాలు ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. అయితే మరో బ్లాక్లో అవసరమైన అగ్నిమాపక పరికరాలు లేకపోవడం గమనించి, దీనిపై నిర్వాహకులను తీవ్రంగా హెచ్చరించిన అధికారులు, అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. భవనంలో అగ్నిమాపక పరికరాలను తక్షణమే ఏర్పాటు చేయాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఫైర్ సేఫ్టీ ప్రమాణాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని నిర్వాహకులకు అడ్వైజరీ నోటీసు జారీ చేశారు. నిర్ణయించిన గడువులోగా ఈ లోపాలను సరిదిద్దకపోతే సంబంధిత ట్రేడ్ లైసెన్స్ రద్దు చేసే చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ ప్రజారోగ్య శాఖాధిపతికి సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొంటూ, హోటళ్లు, వాణిజ్య సముదాయాలు, ఫంక్షన్ హాళ్లు మరియు ఇతర వాణిజ్య సంస్థలు అగ్నిమాపక నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో డీఎఫ్ఓ మల్యాద్రి, ఎస్ఎఫ్ఓ నరేష్తో పాటు ఫైర్ సర్వీసెస్ సిబ్బంది పాల్గొన్నారు

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

**▸▸ విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**

**(విజయవాడ,జూన్,15,మనం న్యూస్):** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఐఎయస్, సోమవారం ఉదయం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా నగరంలోని మాచవరం, వాంబే కాలనీ, సింగ్ నగర్, పున్నయ్య కాలనీ, బీఆర్టీఎస్ రోడ్, కొత్త వంతెన సెంటర్ తదితర ప్రాంతాలను విస్తృతంగా పర్యటించి, క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్, బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు) నిర్వహిస్తున్న ఇంటింటి తనిఖీలు, ఓటర్ల వివరాల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులు వంటి అంశాలను నిశితంగా పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి బీఎల్వోపై ఉందన్నారు. ఓటరు జాబితాలో ఎటువంటి పొరపాట్లు, డూప్లికేట్ నమోదులు లేదా అనర్హుల పేర్లు ఉండకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) సహకారంతో ధృవీకరించి ఖచ్చితమైన జాబితాను రూపొందించాలని ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో తప్పనిసరిగా ఉండేలా చూడడంతో పాటు, ఒకే వ్యక్తి పేరు ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదై ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజలు కూడా తమ ఓటు వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించి సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. స్వచ్ఛమైన, తప్పులులేని మరియు విశ్వసనీయమైన ఓటరు జాబితా రూపొందించడమే ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కమిషనర్ తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రతి దశను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కే ప్రభుదాస్, ఏ ఈ ఆర్ వో లు పి.సత్యకుమారి, రాంబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా సమస్యలపై సత్వర స్పందన..

**ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టిపెట్టి పరిష్కారం**

**అధికారులు సమన్వయంతో పనిచేయండి**

**జిల్లాస్థాయి పీజీఆర్ఎస్కు 201 అర్జీలు**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ,జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ**





**(విజయవాడ,మనం బ్యూరో):** ప్రజల సమస్యలపై సత్వరం స్పందించి... వీలైనంత త్వరగా నాణ్యతతో పరిష్కరించడం జరుగుతోందని.. ఇదేవిధంగా ముందడుగు వేస్తూ ప్రతిఅధికారి అర్జీలపై ప్రత్యేక దృష్టిపెట్టి ప్రజలకు సంతృప్తికర సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ... జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు. అధికారులతో కలిసి సోమవారం ప్రజా స్నేహపూర్వక పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 201 అర్జీలు రాగా వీటిలో రెవెన్యూకు సంబంధించి 56, పురపాలక శాఖకు సంబంధించి 31, పోలీస్ శాఖకు 29, పంచాయతీరాజ్ శాఖకు 17, డీఆర్డీఏకు 10 అర్జీలు వచ్చాయి. విద్యుత్కు 9, వైద్య ఆరోగ్యానికి 7, ప్రజారవాణాకు 6, ఏపీఎస్డబ్ల్యూఆర్ఐఈఎస్కు 5, కాలుష్య నియంత్రణకు 4, ఎండోమెంట్స్, గ్రామీణ నీటి సరఫరా శాఖలకు మూడు చొప్పున, పౌర సరఫరాలు, విభిన్న ప్రతిభావంతులు, విద్య, ఉపాధికల్పన, గృహ నిర్మాణం, కార్మిక, మైన్స్ అండ్ జియాలజీ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్కు రెండు చొప్పున అర్జీలు వచ్చాయి. బీసీ సంక్షేమం, సహకార, డ్వామా, మత్స్య, జాతీయ రహదారులు



విభాగాలకు ఒకటి చొప్పున వచ్చాయి. ఈ అర్జీలపై ప్రత్యేకంగా దృష్టిసారించి నిర్దేశ గడువులోగా పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. సంతృప్తి స్థాయి బాగుండేలా అర్జీలను పరిష్కరించాలని.. ఈ విషయంలో జిల్లాస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజా వినతులపై స్పందన వేగవంతమైతేనే ప్రజలలో ప్రభుత్వంపై విశ్వాసం మరింత బలపడుతుందని పేర్కొన్నారు.



# సర్ ప్రక్రియలో కీలక భాగస్వాములుకండి





**దోషరహిత ఓటర్ల జాబితాకు విశిష్ట కార్యక్రమం**

**జిల్లాలో ప్రారంభమైన ఇంటింటి సర్వే ప్రక్రియ**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ,జూన్,15,(మనం ప్రతి నిధి):** ఎన్నికల వ్యవస్థ పరిఢవిల్లేందుకు దోషరహిత ఓటర్ల జాబితా కీలకమని.. ఇందుకు నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో ప్రజలు కీలకభాగస్వాములై, కార్యక్రమం విజయవంతానికి కృషిచేయాలని, జిల్లా వ్యాప్తంగా సోమవారం బీఎల్వోల ఇంటింటి సందర్శన కీలక దశ ప్రారంభమైందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటింటి సర్వేలో భాగంగా జులై 14వ తేదీ వరకు బీఎల్వోలు ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు (ఈఎఫ్లు) అందిస్తారని.. నింపిన వాటిని తిరిగి సేకరిస్తారని, ఇందుకు ప్రతి ఇంటికీ కనీసం మూడుసార్లు వెళ్లనున్నారని తెలిపారు. ఈ ప్రక్రియ ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా సజావుగా జరిగేందుకు అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చామన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతోనూ సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 1,792 మంది బీఎల్వోలు ఉన్నారని.. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం బీఎల్వోలు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారం నింపి తిరిగి ఇవ్వాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారం నింపడంలో ఓటర్లకు బీఎల్వోలు సహకరిస్తారన్నారు. ఇంటింటి సర్వే ముగిసిన అనంతరం జులై 21న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ అనంతరం జులై 21 నుంచి ఆగస్టు 20 వరకు క్లెయిమ్లు, అబ్జెక్షన్ల స్వీకరణ ఉంటుందని.. ఆ తర్వాత వీటిని పరిష్కరించి ఈ ఏడాది సెప్టెంబర్ 22న తుది జాబితాను ప్రచురించడం జరుగుతుంద న్నారు. అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలని.. ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా విధులు నిర్వర్తించాలని సూచించారు. అర్హులను ఓటరు జాబితాలో ఉండేలా చేయడంతోపాటు అనర్హులు, మృతులు, శాశ్వతంగా వలసవెళ్లినవారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల పేర్లు ఉండటం వంటి వారి ఓట్లను తొలగించి స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితా లక్ష్యంగా చేపట్టిన ఈ సర్ ప్రక్రియలో ప్రజలు చైతన్యవంతంగా కార్యక్రమంలో పాల్గొని బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.